నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

1

ఆదివారం | మార్చి 16, 2025 | www.navatelangana.com

శివాంజనేయ దేవాలయ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం



నవతెలంగాణ-జడ్చర్ల

జడ్చర్ల మండలం బూర్గుపల్లి గ్రామంలో శనివారం శివాంజనేయ దేవాలయ కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారంచేశారు. చైర్మన్‌గా కావలినాగులు, గౌరవ అధ్యక్షులుగా మాజీ సర్పంచ్ నరసింహ రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులుగా కన్నయ్య, సలహాదారులుగా వేణు గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్, చెన్నయ్య, పెద్దగొల్ల మల్లేష్, కుర్వ శ్రీనివాస్ కార్యదర్శిగా పరమేష్,,బొల్లె లక్ష్మయ్య, కమిటీ సభ్యులు, బూర్గుపల్లి కృష్ణ యాదవ్,, గోరంట్ల మల్లేష్, గురువయ్య, బైకనిరాములు, రామస్వామి, శంకర్,నరేందర్కావలిశివ,, రాములు, నాగయ్య, జంగయ్యశంకర్,కురు మూర్తి, గోరంట్ల శ్రీను పాల్గొన్నారు.

ఓబీసీసెల్ పట్టణ కమిటీలో నియామకాలు



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఓబీసీసెల్ పట్టణ అధ్యక్షుడు బండి మల్లేష్ ఆధ్వర్యంలో పట్టణ కమిటీలో నియామకాలు చేపట్టారు. ఓబీసీసెల్ పట్టణ కార్యదర్శిగా పార్వతి సుజిత్ యాదవ్, సంయుక్త కార్యదర్శిగా ఈ.శ్రీనివాసులు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా రాజేష్, నరసింహలను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వీరికి రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సీనియర్ నాయకులు ఎన్పీ. వెంకటేశ్ నియామక పత్రాలు అందజేశారు.పట్టణ అధ్యక్షులు బండి మల్లేష్ మాట్లాడుతూ రాష్ట్ర ఓబీసీసెల్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ఆదేశాల మేరకు నియామకాలు చేపట్టినట్లు తెలిపారు. పట్టణంలో కాంగ్రెస్ ఓబీసీసెల్ విభాగాన్ని బలోపేతం చేద్దామని అన్నారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో ఓబీసీసెల్ నాయకులు, కార్యకర్తలు ముందుండి పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా మీడియా సెల్ కన్వీనర్ సిజె బెనహర్, జిల్లా ఎస్సీ సెల్,అధ్యక్షులు సాయిబాబా ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు రాములుయాదవ్, మాజీ కౌన్సిలర్ నాగరాజు, నాయకులు తాహేర్, రాణి, జగదీష్. అజీజ్, అలీ తదితరులు పాల్గొన్నారు.

చరిత్ర ఆనవాళ్లు..నిలువురాళ్లు

- ప్రపంచ పటంలోకి ఎక్కనున్న ముడుమాల గ్రామం
- యునెస్కోకు ప్రతిపాదించిన తెలంగాణ ప్రభుత్వం
- పురాతన రాతిశాసనాలకు రక్షణ కవచం ఏర్పడే అవకాశం





నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

మనిషి పుట్టుక నాగరికత తధితర అంశాలను తెలుసుకోవడానికి పురాతన కాలంలో నిర్మించిన కట్టడాలు, గ్రంథాలు, చెక్కడాల వల్ల మనకు చరిత్ర తెలుస్తోంది. జంతు రూపం నుంచి మనిషిగా మారడానికి వందల ఏండ్లు పట్టిందనడానికి మనకు అనేక ఆధారాలున్నాయి. ఇదే కోవకు చెందిన నిలువు రాళ్ల నారాయణపేట జిల్లా కృష్ణ మండలం ముడుమాల గ్రామంలో ఉన్నాయి. క్రీస్తుకు పూర్వం 5వేల ఏండ్ల నాటి నిలువు రాళ్ల చరిత్రను యునెస్కో గుర్తింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపింది. సుమారు 89 ఎకరాలలో విస్తరించి ఉన్న ఈ ప్రదేశంలో 10 నుంచి 14 అడుగుల ఎత్తు ఉన్న 80 నిలువురాళ్లు ఉన్నాయి. వీటితో పాటు 3వేల అలైన్‌మెంటు రాళు ఉన్నాయి. ఈ ప్రదేశంలో మూడు రకాల ఖనన ఏర్పాట్లు ఉన్నాయి. ఇవి సామాజిక విభజన ఉనికిని, మరణించిన వారిని పూజించే ఆచారాన్ని వివరిస్తాయని తెలుస్తోంది. ఈ నిలువు రాళ్లు సూర్యుడి కదలికను ట్రాక్ చేస్తున్నట్టు కనిపిస్తున్నందున.. అప్పట్లో సూర్యుడి కదలికను, సయయాలను, నీడల రకాన్ని బట్టి రుతువులను తెలుసుకోవడంతోపాటు వ్యవసాయ పనులకు ప్లాన్ చేసుకుని ఉంటారని తెలుస్తోంది. నిపుణులు ఇక్కడ ఒక చదునైన శిల మీద ఉర్సా మేజర్ నక్షత్ర సముదాయం శాసనాన్ని కనుగొన్నారు. ఆగ్నేయాసియాలోని మెగాలిథిక్ యుగాల నుంచి రాత్రి ఆకాశం యొక్క ఏకైక చిత్రణ ఇది. ఈ నక్షత్ర సముదాయంలోని రెండు నక్షత్రాలు దుబే, మెరాక్ ఉత్తర నక్షత్రాన్ని గుర్తించడంలో సహాయ పడతాయని, వారు ఉర్సా మేజర్ నక్షత్ర సముదాయాన్ని చిత్రీకరించడానికి ఎంచుకోవడం ఆసక్తికరంగా ఉంది. ఈ ప్రాంతంలోని ప్రజలు ఉత్తర నక్షత్రాన్ని ఉపయోగించి ఉత్తర దిశని కనుగొన్నారని తెలుస్తోంది. వారి నివాసాల స్థలం వెలుపల సముద్రయానం ప్రారంభించారని ఇది సూచిస్తోంది. రాళ్లపై శాసనాలు కప్పు గుర్తుల శ్రేణి రూపంలో ఉంటాయి. ప్రతి కప్పు నక్షత్ర సముదాయంలో ఒక నక్షత్రాన్ని సూచిస్తోంది. గ్రామానికి దక్షిణాన కృష్ణానది ఒడ్డున ఎత్తైన ప్రదేశంలో ఒక భారీ మైక్రోలిథిక్ సైట్ ఉంది. దాదాపు ఎకరం విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ఈ స్థలం భారీ వర్క్‌షాప్ సైట్‌లా ఉంది. గ్రామానికి పశ్చిమాన రాయిచూర్ రహదారి వైపు 4 మెగాలిథిక్ వృత్తాలు కనిపిస్తున్నాయి. రాతి వృత్తంలో రెండు రాతి బండరాళ్లపై త్రిశూలంతో కూడిన వృత్తం చిహ్నం చెక్కబడి ఉంది. ముఖ్యంగా సుమారు 5 వందల మీటర్ల దూరంలో బండరాళ్ల రాళ్లదిబ్బలతో కూడిన మరొక ప్రదేశం ఉంది. దీనిని శ్మశాన వాటికగా ప్రజలు నమ్ముతారు. ఈ స్థలంలో మూడు అడుగుల దీర్ఘచతురస్రాకార రాయి కూడా ఉంది. దానిపై చెక్కబడిన స్కై చార్ట్ ఉంది. దీనివల్ల వారు నక్షత్ర ఖగోళ విజ్ఞానానికి నిలువుటద్దం, వస్తువలను గుర్తించడానికి ఉపయోగించి ఉండొచ్చని తెలుస్తోంది. ఇంతటి పురాతన చరిత్ర కలిగిన 8 ఎకరాల శిలాయుగ స్థలంలో నిలువురాళ్లలో సగం ధ్వంసమయ్యాయి. కొన్నింటిని ఇతర ప్రాంతాలకు తరలించారు. తెలంగాణ ప్రభుత్వం మూడున్నర ఎకరాలను స్వాధీనం చేసుకొని చరిత్రను కాపాడే ప్రయత్నం చేస్తోంది. చట్ట ప్రకారం పురాతన కళలు, ఆనవాళ్లను కాపాడే ప్రయత్నం చేయాలని పలు పార్టీలు కోరుతున్నాయి.

చరిత్రకు ఆనవాళ్లుగా నిలిచిన నిలువు రాళ్లకు మహర్దశ రానున్నది. తెలంగాణ ప్రభుత్వం యునెస్కో గుర్తింపు కోసం ప్రతిపాదించడం వల్ల ఇక ప్రపంచ చరిత్రలో ఈ రాళ్లు స్థిరస్థాయిగా నిలిచే అవకాశాలున్నాయి. ఇక్కడ ఉన్న ఈ రాళ్లతో రతువులు, సమయంతో పాటు కాలమానాన్ని గుర్తించే వారని తెలుస్తోంది. ఇప్పటికే కొన్ని రాళ్ల ఆనవాళ్లు లేకుండా పోయాయి. యునెస్కో గుర్తింపుతో ఇక నిలువు రాళ్ల చరిత్ర భావితరాలకు అందించే అవకాశాలు ఉన్నాయని రాజకీయ పార్టీలు, మేధావులు, నిపుణులు అభిప్రాయపడుతున్నారు .

యునెస్కో గుర్తింపు కోసం ప్రతిపాదన

ఈ ప్రాంత సంస్కృతిని కాపాడే ప్రయత్నంలో భాగంగా ఇక్కడ క్రీస్తుకు పూర్వం 5 వేల ఏండ్లనాటి చరిత్రను తెలంగాణ ప్రభుత్వం గుర్తించింది. ఇక్కడ ఉన్న నిలువు రాళ్లను యునెస్కో గుర్తింపు కోసం ప్రతిపాదన చేయడం స్వాగతించాల్సిన అంశం. ముఖ్యంగా మారు మూల ప్రాంతంలో ఉన్న నారాయణ పేట జిల్లా ముడుమాల పరిధిలో ఉండే ఈ శిలా శాసనాలకు యునెస్కో గుర్తింపు వస్తే..ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది.

నైపుణ్య శిక్షణ కేంద్ర అభివృద్ధికి పారిశ్రామికవేతల సహకారం తీసుకుంటాం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ- మహబూబ్‌నగర్

నైపుణ్య శిక్షణ కేంద్రం అభివృద్ధికి దేశంలోని ప్రముఖ పారిశ్రామిక వేత్తలను కలుపుకొని పోతామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.శనివారం మహబూబ్‌నగర్‌పట్టణంలోని మెట్టుగడ్డ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను ఎమ్మెల్యేతో కలిసి, ప్రముఖ గూగుల్ క్యాపిటల్ సెంటర్ కంట్రోల్ సంస్థ డైరెక్టర్ రాజీవ్ త్రివేది బృందం పరిశీలించారు.నిర్మాణ దశలో ఉన్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను అభివృద్ధి చేయడంతోపాటు, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లో శిక్షణా తరగతుల ఏర్పాటు, షెడ్ నిర్మాణం, శౌచాలయాల నిర్మాణం తదితర అంశాలపై రాజీవ్ త్రివేదితో ఆయన చర్చించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహబూబ్‌నగర్‌ను స్కిల్ డెవలప్మెంట్ హబ్ గా అభివృద్ధి చేసి మహబూబ్ నగర్ యువతకి నాణ్యమైన నైపుణ్య శిక్షణ అందించేందుకు తనవంతు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టైల్స్, కిటికీలు చోరీ

నవతెలంగాణ -నవాబ్ పేట

మండల పరిధిలోని అమ్మపూర్ గ్రామానికి చెందిన కావాలి లక్ష్మమ్మ తన కొత్త ఇంటి నిర్మాణం కోసం టైల్స్ కిటికీలు కొత్తవి కొనుగోలు చేసి తీసుకొచ్చి ఆ ప్రదేశంలో పెట్టారు. గుర్తు తెలియని వ్యక్తులు ఎవరో శుక్రవారం రాత్రి దొంగలు ఎత్తుకుపోయారని తెలిపారు. వాటి విలువ 60 వేలకు పైగా ఉండవచ్చని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. దొంగతనానికి పాల్పడిన వ్యక్తి అదే గ్రామానికి చెందిన మాల ఆంజనేయులుపై అనుమానం ఉందని ఫిర్యాదులో పేర్కొంది. ఈ సందర్భంగా కావాలి లక్ష్మమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రం తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

- పోలీసులను ఆశ్రయించిన తండ్రి

నవతెలంగాణ-నవాబ్ పేట

నవాబ్ పేట మండల పరిధిలోని కాకర్లపాడు గ్రామ సమీపంలో మహబూబ్నగర్ వెళ్లే దారిలో ఫతేపూర్ గ్రామానికి చెందిన కటిక మొగులోజీ కొడుకు అయిన కటిక శివకుమార్ తన ద్విచక్ర వాహనం(టీఎస్ 06 ఈజడ్ 5228)పై స్వంత పనులకోసం బుధవారం మహబూబ్నగర్ నుంచి ఫతేపూర్ గ్రామానికి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న కారు నెంబరు(టీఎస్ 06 ఈహెచ్ 7913)గల వాహనం ఢీ కొట్టి తలకు, కాలికి గాయాలయ్యాయని శివకుమార్ తండ్రి కటిక మొగులోజి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.తన కొడుకుకు గాయాలకు కారణమైన కారు డ్రైవర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కటిక మొగోలోజి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై విక్రం తెలిపారు.

50 కంపెనీలు... 5వేల ఉద్యోగాలు

- ఐక్యతా పౌండేషన్ చైర్మెన్, టాస్క్ సీఓఓ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఐక్యతా పౌండేషన్ ఆద్వర్యంలో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సహకారంతో కల్వకుర్తి పరిధిలోని నిరుద్యోగులకు 50 కంపెనీల ద్వారా 5వేల మందికి ఉద్యోగాలను ఇచ్చేందుకు ముహూర్తం ఖరారయ్యింది. ఈనెల 25న మంగళవారం కల్వకుర్తి పట్టణం సమీపాన సీకేఆర్ ఫంక్షన్ హాల్‌లో మేఘా జాబ్‌మేళా నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుండి మొదలయ్యే ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరు కాగలరని ఆయన పిలుపు నిస్తున్నారు. ఇప్పటికే జాబ్‌మేళాకు సంబందించి సమాచారం ఈ నోట ఆనోట ఒక కల్వకుర్తి నియోజకవర్గానికే కాదు ఉమ్మడి జిల్లాకు ఏగబాకింది. గతంలో జరిగిన జాబ్‌మేళాలో ఎంపికయిన వారిని కల్వకుర్తి నుండి హైదరాబాద్‌కు ఏసీ బస్సులో పోయి ఉద్యోగం చేసుకొని వస్తున్నారు. ఐటి, ఫార్మసీ, ఇండస్ట్రీ, హెూటల్ తధితర రంగాలలో అనుబవం ఉన్న వారిని ఎంపిక చేస్తారు. ఒక వేలా ఆయా రంగాలలో అనుభవం లేకున్నా... వారికి అవగహన కార్యక్రమాలు సైతం ఉంటాయని ఐక్యతా పౌండేషన్ డైరెక్టర్లు చెబుతున్నారు. ముఖ్యంగా కల్వకుర్తి పట్టణంలోని ప్రతి గ్రామంలో ఓ వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేసి గ్రూపు ద్వారా సమాచారం ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు. చదువుకున్న వారితో పాటు చదువు లేనివారికి సైతం అటెండర్, వాచ్‌మెన్, సెక్యూరిటీ, క్లీనింగ్ తదితర రంగాలలో వీరిని నియామకం చేయనున్నారు.

కొనసాతున్న ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ- జడ్చర్ల

ఎస్సీ వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాలుగా పోరాటం చేసి మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారు ఎస్సీలలో ఏబీసీడీలుగా వర్గీకరణ ద్వారా రాష్ట్ర ప్రభుత్వంగ్రూప్1,గ్రూప్2,గ్రూప్3 ఫలితాలు నిలుపుదల చేసి ఎస్సీ వర్గీకరణ ద్వారానే నియామకాలు చేపట్టాలని మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరాహార దీక్షలు చేపట్టారు. జడ్చర్ల నియోజక వర్గం కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 4వ రోజుకు చేరుకున్నది.ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ నేతలు మాట్లాడుతూ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారిపై దృష్ప ప్రచారం చేయడం కొంతమంది మాల ఎమ్మెల్యేలతో లాలూచీపడి వారు మోచేత నీళ్ల తాగుతూ ఊసరవెల్లుల్ల మూడు పార్టీలు మారినటువంటి మీరు పార్టీ ముసుగులో ఉంటూ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ పై లేనిపోని ఆరోపణ చేస్తూ విమర్శించడం తగదన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) పూర్తి మద్దతు తెలిపింది. ఎమ్మార్పీ ఎస్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి టైగర్ జంగయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కరాటే శీను దగ్గుల బాల్ రాజ్ కొంగళి నాగరాజు నడిమిటి శ్రీను పోలె జగన్ శామ్ సత్యం గని వాడాల శివ గోపాల్ రావ్ యాదయ్య లక్ష్మీనారాయణ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యాదయ్య మాదిగ ,ఉపాధ్యక్షుడు బుడ్డోల్ల చెన్నకేశవులు, జంగయ్య శివ, వంశీ, జగన్, కాశిం మహేష్ పాల్గొన్నారు.

బడ్జెట్లో దళితుల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలి

- చేవేళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అమలు చేయాలి
- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు



నవతెలంగాణ- మహబూబ్ నగర్

ఈనెల 19న ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్ లో దళితుల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలని, చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అమలుకోసం బడ్జెట్ సరిపడు నిధులు కేటాయించాలనికేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మహబూబ్ నగర్ సీఐటీయూ జిల్లా కార్యాలయంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్) జిల్లా స్థాయి సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు మల్లెల మాణిక్యం రాజు అధ్యక్షతన జరిగింది .ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేవెళ్ల ఎస్సీ ,ఎస్టీ డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా దళిత నిరుద్యోగులకు 12లక్షల రూపాయలతో అంబేద్కర్ అభయహస్తంఇస్తామని ప్రకటించిందన్నారు. దీనికి ఇప్పటివరకు ఎలాంటి మార్గదర్శకాలు ఇవ్వలేదన్నారు. ఏటా 750 కోట్ల రూపాయలు అంబేద్కర్ అభయస్థం స్కీముకు ఇస్తామన్న మాట నిలబెట్టుకో లేదన్నారు.దళితుల కోసం మూడు కార్పొరేషన్లు నియమిస్తామన్న మాట నీటిమూటలాగా మారిందన్నారు. కుల దురహంకార హత్యలు పెట్రేగిపో తున్నాయని కులాంతర వివాహితుల రక్షణ చట్టం కోరుతూ తెలంగాణ అసెంబ్లీ తీర్మాణం చేయాలన్నారు. ఏప్రిల్ నెలను మహనీయుల మాసంగా ప్రకటించుకుని పూలే అంబేద్కర్ జన జాతర నిర్వహించనున్నట్లుచెప్పారు. కుల వివక్ష అంటరానితనం పై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు చేపడుమన్నారు రాష్ట్రంలో నేటికీ హోటల్లో రెండు గ్లాసుల పద్ధతి దేవాలయ ప్రవేశం లేకపోవడం కొన్ని గ్రామాలలో బతుకమ్మ ఆడనీయకపోవటం రచ్చబండల మీద కూర్చోనియ్యక పోవడం పట్టణ ప్రాంతాలలో దళితులకు ఇల్లు అద్దెకి ఇవ్వకపోవడం వంటి వివక్ష రూపాలు కొనసాగుతున్నాయని చెప్పారు. కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య మాట్లాడుతూ జిల్లాలో అనేక ప్రాంతాల్లో నేటికీ కులవివక్ష కొనసాగుతుందన్నారు దేవాలయ ప్రవేశం లేని గ్రామాలున్నాయని చెప్పారు. దళితుల పట్ల చిన్నచూపు చూస్తు అవమాణిస్తున్నారని చెప్పారు. మహబూబ్ నగర్ సిటీలో సైతం దళితులకు ఇండ్లు అద్దకు ఇవ్వడం లేదని వాపోయారు. 1955 పౌర హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారంగా కుల వివక్ష ఉన్న గ్రామాలను గుర్తించి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే విధంగా నిర్వహించాలన్నారు. సమావేశంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు అది విష్ణు, బాలరాజు, వెంకట్రాములు నాగరాజు, శంకర్,మనోహర్, ప్రసాద్,కురుమూర్తి, నర్సింలు, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలి : ఎమ్మెల్యే



నవ తెలంగాణ-మహబూబ్ నగర్

ఎల్ ఆర్ ఎస్ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో సూపర్ వైజర్స్ , ఆర్పీ ల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎల్ ఆర్ ఎస్ కట్టుకునే వారికి ప్రభుత్వం చివరి అవకాశం కల్పిస్తూ ఈ నెల 31 వరకు అవకాశం కల్పిస్తూ, 25శాతం రాయితీ కూడా కల్పించిందని ఆయన చెప్పారు. ఎల్ ఆర్ ఎస్ విషయం లో ప్రజలను చైతన్య పరుస్తూ వారికి సహకరించిన వారికి ఇన్సెంటివ్స్ ఇస్తామన్నారు.అంతకుముందు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో నిర్మిస్తున్న ఆడిటోరియాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, నాయకులు మాజీ కౌన్సిలర్ ప్రశాంత్,లీడర్ రఘు,మున్సిపల్ అధికారులు, వార్డు ఆఫీసర్స్ పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కుల పరిరక్షణకు పని చేయాలి

మహబూబ్ నగర్ : వినియోగదారుల హక్కుల పరిరక్షణకు పని చేయాలని జిల్లాకు చెందిన జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర చైర్మెన్ బూనెడు బాలరాజ్ అన్నారు.శనివారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రెడ్ హిల్స్ లో ఏఫ్టీసీసీఐ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మహబూబ్ నగర్ జిల్లాలో వినియోగదారుల హక్కుల కమిషన్ కమిటీ ఏర్పడిం దని, కొనుగోలు దారులు వస్తువులు క్రయవిక్రయాలలో మోస పోకుండా వినియో గదారులకు అవగాహన సదస్సు నిర్వహిస్తామన్నారు.కార్యక్రమంలో ఎమెల్సీ, రాష్ట్ర అగ్రికల్చర్ కమీషనర్ రాములు నాయక్,సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ,రాష్ట్ర ఫుడ్ డిప్యూటీ కంట్రోలర్ విజయ్ కుమార్,స్టేట్ డైరెక్టర్ ఆఫ్ ఫుడ్ డిపార్టెంట్,మహబూబ్‌నగర్ జిల్లా చైర్మెన్ మాడామోని చందు,వైస్ చైర్మెన్ రాజసింహుడు,కృష్ణయ్య, బాలకృష్ణ, రషీద్,అఫ్సర్, ముజీబ్ పాల్గొన్నారు.

అపరచితుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రతిరోజు కూలి, ఉపాధి, వివిధ పనుల పై పట్టణ ప్రాంతాలకు వచ్చే ప్రజలు అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డి జానకి సూచించారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో రెండు దొంగతనాలు చేసిన నిందితులను పట్టుకొని పత్రికా విలేకరుల ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు అడ్డకూలి కోసం మేస్త్రీల కింద పనిచేసే ఇద్దరు మహిళలను టీటీగుట్ట అడ్డలో తీసుకువెళ్లి వారి దగ్గర ఉన్న బంగారం వెండి రెండు లక్షల 50 వేలు విలువచేసే వీటిని దొంగలించుకొని వదిలేసిన ఘటన పై ఫిర్యాదు స్వీకరించి మొదటి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్టు ఆమె వెల్లడించారు. వివరాల్లోకి వెళితే ఏ వన్ కాట్రావత్ భరత్ ఏ టు కామారం నరేష్ %బు%3 సామ శోభ ఈ ముగ్గురు నిందితులు 13వ తేదీన అడ్డపై పని కోసం వేచి ఉన్న ఇద్దరు మహిళలను పని ఉందని ఆటోలో ఎక్కించుకొని దొడ్డలోనిపల్లి అక్కడి నుండి జడ్చర్ల వైపుగా మయూరి పార్కు ఏరియాలో రోడ్డు పక్కల ఉన్న చెట్ల పొదల్లోకి తీసుకెళ్లి ఆ ఇద్దరికి మహిళలు తీవ్రంగా కొట్టి వారి దగ్గర ఉన్న కాల కడియాలు, మెడలోని పుస్తెలతాడు, బంగారు గుండ్ల గొలుసు తీసుకొని పారిపోయారని తెలిపారు. ఇన్స్పెక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో పట్టణంలోని అన్ని ఆటోల గుర్తి నెంబర్ల ఆధారంగా సీసీ కెమెరాల ద్వారా పరిశీలన చేసి పట్టుకున్నట్లు ఆమె వెల్లడించింది. ఎంతటి వారైనా నేరం చేస్తే చట్టం నుంచి తప్పించుకోలేరని ఆమె గుర్తు చేశారు. తక్కువ సమయంలో ఈ కేసును సేదించిన పోలీసులను ఆమె రివార్డుతో అభినందించారు.ఈ పట్టణంలో 5700 ఆటోలకు ప్రత్యేక నెంబర్లు వేశామని అందరూ ప్రజలు దీని గమనించి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో అడిషనల్ ఎస్పీ రాములు, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

17, 18 తేదీల్లో కలెక్టరేట్ ముందు 48 గంటల దీక్షలు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 17 ,18 తేదీలలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు బ్రాండ్ ఉండాలి 48 గంటల దీక్షలు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చేపడుతున్నామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి అంగన్వాడీ యూనియన్ నాయకురాలు సరోజా, గౌసియా, సత్యమ్మలు తెలిపారు .శనివారం జిల్లా అడిషనల్ కలెక్టర్ మోహన్ రావుకు కలిసి డిమాండ్ల వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కురుమూర్తి మాట్లాడుతూ అంగన్వాడీల్లో రిటైర్మెంట్ దగ్గరగా ఉన్న వారికి ప్రభుత్వ హామీ మేరకు టీచరుకు రెండు లక్షలు, హెల్పర్ కు లక్ష రూపాయలు వాగ్దానం చేసిన ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. గ్రాటిటూ ఇవ్వడం లేదని, పెన్షన్ సౌకర్యం కల్పించలేదని, నేల 1వతేదిన జీతాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తుందని, మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా ప్రమోషన్ కల్పించి పది నెలల వేతనాలు ఇవ్వలేదని,బిజెపి ప్రభుత్వం ఐసీడీఎస్‌యూను నిర్వీర్యపరచడానికి బడ్జెట్ తగ్గించి క్రమంగా ప్రవేటికరించ బోతుందన్నారు. ,నూతన విద్యా విధానంలో భాగంగా అంగన్వాడీలను వ్యవస్థను నిర్వీర్యం పరచడానికి అలాగే పిఎం శ్రీ, మొబైల్ ద్వారా అంగన్వాడి సెంటర్ల ఏర్పాటు చేయాలన్నారు. ఫుడ్ సరపరా చేయాలని నిర్ణయించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు పిఎఫ్, ఈఎస్ఐ తో పాటు గ్రాటివిటీ పెన్షన్ కల్పించాలని, నూతన విద్యా విధానాన్ని అంగన్వాడీల్లో అమలు చేయరాదని, తదితర డిమాండ్లతో 17, 18 తేదీల్లో జరిగే ధర్నాకు పెద్ద ఎత్తున కలెక్టర్ ఆఫీస్ కు తరలిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కలెక్టర్కు విజ్ఞాపన పత్రం ఇచ్చిన వారిలో సిఐటియు జిల్లా నాయకులు కమరలీ,, సలీం తదితరులు ఉన్నారు

లక్షల విలువ చేసే కలప అమ్మకం

- అంత తానై నడిపించిన సెక్షన్ అధికారి
- చెట్ల వ్యాపారం చేసే వాళ్ళని బెదిరించి వాళ్ల కులీలతో కుళ్ళు ఇవ్వకుండా పని చేయించుకున్న సెక్షన్ అధికారి
- గతంలో కూడా అనేక ఆరోపణలు





నవతెలంగాణ- మహమ్మదాబాద్

మండల పరిధిలోని జూలపల్లి అటవీ సెక్షన్ అధికారి అక్రమాలు అడ్డు అదుపులేదు కుండా పోయింది. అటవీలో మంచి వృక్షాలు కనిపిస్తే చాలు వాటిని నరికి సొమ్ము చేసుకోవడం అయన పని జూలపల్లి నర్సరీలో నీలగిరి, ఇతర చెట్లను నరికి లక్షల రూపాయలు వ్యాపారం చేసిన ఘనుడు....అంతటితో ఆగ కుండా... మిగిలిన కొమ్మలను స్థాని కులకు వంటలకు కట్టెల ట్రాక్టర్ ల ద్వారా అమ్మి సొమ్ము చేసు కున్నాడు. చెట్లను నరికిన చోటా జెసిబి లతో ఆనవాళ్లు లేకుండా చేసి మళ్లీ మొక్క లను నాటించాడు. పై అధికారులకు అనుమానం రాకుండా జాగ్రత్త పడ్డాడు గత ఏడది నుంచి అక్రమాలు జరుగుతున్న ఉన్నత అధికారులకు ఎలాంటి అనుమానం రాకుండా పర్యవేక్షణకు వచ్చి నప్పుడు అనుమానం రాకుండా చూసు కునేవాడు అని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. తాజాగా నీలగిరి కట్టెలు లారీలతో పోతున్న లారీని పట్టుకోవడంతో... ఇతని ఆగడాలు బయటకు వచ్చాయి. కట్టెల వ్యాపారం చేసే వారిని బెదిరించి వారితో పని తీసుకున్నాడు. మిదగ్గర పని చేస్తున్న కూలీలను పంపించండి కూళ్ళు ఇస్తాను అని ఫారెస్ట్ లో పనిచే యించుకొని కూళ్ళు ఇవ్వలేదు అని ఆరోపణలు వచ్చాయి. ఈ సెక్షన్ అధి కారి ఒక్కొక్కటిగా నిజాలు బయటకు వస్తున్నాయి.

పరిమితికి మించి వైద్యం చేస్తే చర్యలు: డీఎంహెచ్‌వో



నవతెలంగాణ -పెబ్బేరు

పరిమితికి మించి వైద్యం చేస్తే చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లే శ్రీనివాసులు ఆర్ఎంపీ, పీఎంపీలను హెచ్చరించారు. శనివారం పెబ్బేరు పట్టణంలో ఆర్ఎంపీ, పీఎంపీలు నిర్వహిస్తున్న 12 ప్రథమ చికిత్స కేంద్రాలు, నాలుగు ప్రైవేట్ హాస్పిటల్స్, మూడు ల్యాబ్‌లను తనిఖీ చేశారు. మహదేవ ఆసుపత్రిలో స్కానింగ్ మిషన్ ఏర్పాటు చేశారని, దానికి పర్మిషన్ ఉన్నా వైద్యుడు లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హతకు మించి వైద్యం అందించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బండారు శ్రీనివాసులు,హెల్త్ ఎడ్యుకేటర్ రవికుమార్, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్ ఉన్నారు.

హక్కులపై అవగాహన ఉండాలి

నవతెలంగాణ-వనపర్తి



వినియోగదారుల హక్కులపై అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ జీ. వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా శనివారం కలెక్టరేట్లోని పౌరసరఫరాల అధికారి కార్యాలయంలో వినియోగదారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వినియోగదారులు ఎక్కడైనా ఏవైనా వస్తువులు కొనేటప్పుడు వాటి నాణ్యత , ఎక్స్పైరీ డేట్ వంటివి జాగ్రత్తగా చెక్ చేసుకోవాలన్నారు. ఒకవేళ వినియోగదారులు ఏదైనా కొనుగోలు చేసి మోసపోయినట్లైతే ఆన్లైన్ ద్వారా వినియోగదారుల ఫోరంను సంప్రదించవచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్‌సప్లై అధికారి కాశీవిశ్వనాథ్, డీటీలు, ఇతర అధికారులు, వినియోగదారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు వసతులు కరువు

- వ్య.కా.స. జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు



కూలీల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న మేకల ఆంజనేయులు

నవతెలంగాణ -వీపనగండ్ల

ఉపాధి కూలీలకు పని ప్రదేశాల్లో వసతులు కల్పించడం లేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు అన్నారు. చిన్నంబాయి మండలం అమ్మాయిపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఉపాధిహామీ పనులను ఆయన పరిశీలించి కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో సుమారు 200 మంది కూలీలు ఉపాధి పథకంలో పనిచేస్తున్నారన్నారు. కూలీలకు రోజు కూలి రూ. 600 చెల్లిస్తూ 200 రోజుల పని దినాలు, నీడ కోసం టెంట్లు ఏర్పాటు చేయాలని ఓఆర్ఎస్ ప్యాకెట్లు , పనిముట్లు పంపిణీ చేయాలని, రెండు కిలోమీటర్లు దాటి వెళ్లి పనిచేసిన వారికి రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు బడ్జెట్లో నిధులు తగ్గిస్తోందన్నారు. రైతుల లెవలింగ్ పనులు చదును చేసేందుకు నేల గట్టిగా ఉందని గ్రామపంచాయతీ ట్రాక్టర్ల ద్వారా నీళ్ల పోసి పొలాన్ని తడపాలని అప్పుడు కూలీలకు పనులు చేయడానికి సులువుగా ఉంటుందన్నారు. కూలీలకు పని చేసిన వారంలోపు కూలి డబ్బులు వారి ఖాతాలో వేయాలని డిమాండ్ చేశారు. రోజురోజుకు నిత్యాసర ధరలు పెంచి కూలీలపై భారం అవుతుందని కూలీలు కొనుగోలు చేసే పనిముట్లపై కూడా జీఎస్టీ వేసి పన్నులు వేయడం సరైన పద్ధతి కాదని కూలీలు కొనుగోలు చేసే పనిముట్లపై జీఎస్టిని ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూలీల సమస్యలను పరిష్కరించకపోతే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె ఏర్పాటు చేయాలి

- సీపీఎం టౌన్ కార్యదర్శి పరమేశ్వరాచారి



కాలనీవాసుల సమస్యలను తెలుసుకుంటున్న సీపీఎం నాయకులు

నవతెలంగాణ-వనపర్తి

డబుల్ బెడ్ రూమ్ ఒకటవ బ్లాక్ వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఎత్తు పెంచి కంచె ఏర్పాటు చేయాలని సీపీఎం టౌన్ కార్యదర్శి పరమేశ్వరాచారి డిమాండ్ చేశారు. సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పీర్లగుట్ట డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించారు. ఈ సందర్భంగా పరమేశ్వరాచారి, టౌన్ కమిటీ సభ్యులు డి.కురుమయ్య మాట్లాడుతూ ఒకటవ బ్లాక్ నెంబర్ దగ్గర ట్రాన్స్‌ఫార్మర్ రోడ్డు లెవెల్‌గా ఉండి ప్రమాదంగా ఉందని తక్షణమే అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ ఎత్తుపెంచి చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని ఏఈ రాజయ్యను కోరారు. తాగడానికి మంచినీరు ఒక్క దగ్గరే ఏర్పాటు చేసినందున మిగతా వారు అక్కడికి వెళ్లి తీసుకొచ్చుకున్నందుకు చాలా ఇబ్బందులు పడుతున్నారని రెండు మూడు ప్రాంతాల్లో నల్లాలు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు వెంబడి స్ట్రీట్ లైట్ లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. పాములు, తేళ్ల అధికంగా ఉన్నందున అధికారులు తక్షణమే స్పందించి స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలను సమకూర్చి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ కమిటీ సభ్యులు జి.బాలస్వామి, గంధం గట్టయ్య, నరసింహ, మహమూద్, శ్రీనివాసులు, భాగ్యమ్మ, లక్ష్మి నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలి

- డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మహేష్



సమావేశంలో మాట్లాడుతున్న మహేష్

నవతెలంగాణ- వనపర్తి

రాష్ట్ర బడ్జెట్లో యువజన క్రీడా రంగానికి అధిక నిధులు కేటాయించాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మహేష్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన డీవైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే వార్షిక బడ్జెట్లో యువజన రంగానికి, క్రీడారంగానికి, అధిక నిధులు కేటాయించాలని, యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. నిరుద్యోగ భృతికి నిధులు కేటాయించి ప్రతి ఒక్కరికి నాలుగు వేలు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో 30 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారన్నారు. జాబ్ క్యాలెండర్‌ను అమలు చేయాలని క్రీడాకారులను ప్రోత్సహించాలన్నారు. గ్రామ, మండల నియోజకవర్గ, జిల్లా స్థాయిలో స్టేడియాలు ఏర్పాటు చేసి క్రీడా పరికరాలను ఇవ్వాలని, క్రీడ రంగానికి రూ. 2వేల కోట్లు నిధులు కేటాయించాలన్నారు. ప్రతి గ్రామ, మండల కేంద్రంలో గ్రంథాలయం ఏర్పాటు చేయడానికి నిధులు కేటాయించాలన్నారు. యూత్ రూలర్ కార్పొరేషన్ రూ.1000 కోట్ల నిధులు కేటాయించి ఉపాధి కల్పించాలన్నారు. ప్రతి నియోజకవర్గ, జిల్లా కేంద్రంలో కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు జి.శ్రీకాంత్, ఏ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

జిల్లాలో శనివారం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం జువాలజీ, మాథ్స్ పరీక్ష ప్రశాంతంగా జరిగాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎర్ర అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 4,917, మంది విద్యార్థులకుగాను 4,804 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని 113 మంది విద్యార్థులు గైర్హాజరయారని తెలిపారు. స్కాలర్స్ కళాశాల, కొత్తకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల, నివేదిత, శ్రీ ప్రతిభలోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసినట్లు తెలిపారు.

జీపీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- జీపీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుధాకర్



సమావేశంలో మాట్లాడుతన్న పాలడుగు సుధాకర్

నవతెలంగాణ- వనపర్తి

గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించి వారి సమస్యలను పరిష్కరించాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కార్యాలయంలో శనివారం యూనియన్ జిల్లా అధ్యక్షుడు హనుమంతు నాయక్ అధ్యక్షతన తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) వనపర్తి జిల్లా విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పాలడుగు సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు ఐదు నెలలుగా వేతనాలు పెండింగ్లో ఉంటే వారు ఎలా జీవనం కొనసాగించాలన్నారు. ప్రతినెలా ఒకటో తేదీన వేతనాలు వేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించినా వేతనాలు అందక కార్మికులు పస్తులతో కాలం వెళ్ళదీస్తున్నారన్నారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న గ్రామ పంచాయతీ కార్మికుల ఐదు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో 24 రోజులు సమ్మె చేసిన సందర్భంగా సమ్మె శిబిరాల దగ్గరికి వచ్చి కాంగ్రెస్ నాయకులు మేము అధికారంలోకి వస్తే కనీస వేతనం రూ.26వేలు ఇస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టారని గుర్తు చేశారు. కానీ ఇప్పటికీ వేతనాలు పెంచకుండా కార్మికులతో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారన్నారు. ఈ నెల 19న అసెంబ్లీలో బడ్జెట్ పెడుతున్న సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా లాంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాటాలు ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు, గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా కోశాధికారి పుష్ప, జిల్లా ఉపాధ్యక్షులు హనీఫ్, నాయకులు లక్ష్మన్న, శీను, దాసు, నారాయణ, రామచంద్రయ్య, ఖాదర్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్



సమావేశంలో మాట్లాడుతన్న కిరణ్

నవతెలంగాణ- వనపర్తి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బడ్జెట్ సమావేశంలో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.కిరణ్ అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని రైతు సంఘం కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు రాఘవ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా డి.కిరణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలన్నారు. కొఠారి కమిషన్ ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటా యించడం లేదన్నారు. గత బడ్జెట్లో విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించిందన్నారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో పెండింగ్‌లో ఉన్న రూ.4300 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్లను విడుదల చేయడం కోసం బడ్జెట్లో నిధులు కేటాయించాలన్నారు. మండలానికో జూనియర్ కళాశాల, నియోజక వర్గానికి ఇంటిగ్రేషన్ పాఠశాలకు, సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలకు, గురుకులాల సొంత భవనాలకు తగిన నిధులు ఈ బడ్జెట్ సమావేశాల్లో కేటాయించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో విద్యా రంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని కాలయాపన చేస్తుందన్నారు. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు చెప్పుకుందామంటే విద్యాశాఖ మంత్రి లేక సంవత్సరం కాలం గడుస్తుందన్నారు. తక్షణమే రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించాలన్నారు. పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ రాక ప్రైవేటు అధ్యాపకులు రోడ్ల పాలు అవుతున్నారని, ప్రైవేటు కళాశాలలు మూసివేస్తున్నారని తెలిపారు. స్కాలర్షిప్ రాక విద్యార్థులకు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొల్పిందన్నారు. కావున ప్రభుత్వం ఈ సమావేశాల్లో పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ కోసం బడ్జెట్ కేటాయించాలన్నారు. విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది, జిల్లా సహాయ కార్యదర్శి ఎం.రామకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు వీరన్న నాయక్, మోహన్, ఆంజనేయులు, రాజవర్ధన్, రమేష్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ - వీపనగండ్ల



చిన్నంబాయి మండలం కొప్పునూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు శనివారం స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈసందర్భంగా ఎంఈఓగా నితిన్, హెచ్ఎంగా లోకేష్, 20 మంది విద్యా ర్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు శివరాముడు బహు మతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధు, అనూష తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు మండలంలోని బునియాదిపూర్ పీఎంశ్రీ ప్రాథమికోన్నత పాఠశాలను శనివారం మండల విద్యాధికారి జయరాములు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఒంటి పూట బడులు ప్రారంభమయ్యాయని ఉదయం 8గంటలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రార్థన సమయానికి హాజరుకావాలని, మధ్యాహ్న భోజనం 12:30కి వడ్డించి విద్యార్థులు తిన్న తర్వాత వదిలిపెట్టాలని సూచించారు. అనంతరం ఆయన పీటీఎం మీటింగ్‌లో మాట్లాడుతూ ఈపాఠశాల పీఎంశ్రీ పాఠశాలగా ఎంపిక కావడం ఒక వరమని లాంటిదని ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్‌లో భాగంగా పాఠశాలలో నూతనంగా ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు నిర్వహిస్తున్నట్లు, దానితోపాటు విద్యార్థులు ఆట పాటలతో చదువు నేర్చుకునే అవకాశం ఉందన్నారు. ఈ పథకం ద్వారా విద్యార్థుల సర్వతో ముఖా భివృద్ధికి బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాగశేషు,ఉపాధ్యాయుడు దయానంద్, విద్యార్థులతల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాదిగల రిలే దీక్షకు బీఆర్ఎస్ నాయకుల మద్దతు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

ఎస్సీ వర్గీకర చట్టం అమలు అయ్యేంత వరకు ఉద్యోగ నియామకాలు ఆపాలని, రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ దళిత నేతలు చేస్తున్న రిలే నిరాహార దీక్ష శనివారం 5వరోజు కొనసాగింది. దీక్షా శిబిరాన్ని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, మున్సిపల్ మాజీ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, పెబ్బేరు మాజీ జెడ్పిటిసి పెద్దింటి వెంకటేష్, పద్మ దీక్ష శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ఎస్సీ వర్గీకరణకు తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిందన్నారు. ప్రస్తుతం ఎస్సీ వర్గీకరణ చట్టం చేసిన తర్వాతనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. బూరె శంకర్ మాదిగ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి మాదిగలను మోసం చేస్తున్నారని దీనికి సాక్ష్యంగా అసెంబ్లీలో ముఖ్యమంత్రి మాట్లాడిన మాటల మీద నిలబడక పోవడమేనన్నారు. ఇప్పుడు మా నిరసన దీక్షలు టెంట్ కిందనే ఉన్నా యని భవిష్యత్‌లో రోడ్డుమీదికి వచ్చేలా రేవంత్ రెడ్డి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో దళిత అభివృద్ధి సంఘం గౌరవాధ్యక్షులు రవిప్రసాద్, నాయకులు బంకల ఆంజనేయులు, సుబ్రహ్మణ్యం, బాబురావు, ఎర్ర నాగులు బాలస్వామి, సత్యన్నా, మంద పరశురాములు, కొమ్ము రాములు, వడ్డేమాన్ రవి, నాగరాజు, యాది పాల్గొన్నారు.

ఆత్మకూరులో...

ఆత్మకూరు: ఆత్మకూరు పట్టణంలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలకు శనివారం బీఆర్ఎస్ నాయకులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ మూడు దశాబ్దాల పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ ఏర్పడిందని దానిని ప్రభుత్వం చట్టబద్ధత కల్పించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్ నాయకులు దండు శ్రీనివాసులు, సమాజ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ధర్నా

నవతెలంగాణ-ఆత్మకూరు

కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా శనివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆత్మకూరు గాంధీ చౌక్ లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారనే భయంతో సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేసి కాంగ్రెస్ సర్కార్ బీఆర్ఎస్ పార్టీ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ , పట్టణ అధ్యక్షుడు జానకి రాములు, మాజీ ఎంపీపీ మొగిలి శ్రీధర్ గౌడ్, మరియు మండల నాయకులు వీరేశలింగం, ఏ మాసన్న, రామకృష్ణ, రియాజ్ అలీ, లక్ష్మీకాంత్ రెడ్డి, విద్యార్థి మరియు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ బ్యాంక్ మేనేజర్‌కు అభినందనలు

నవతెలంగాణ -కొల్లాపూర్



ఉత్తమ బ్యాంక్ మేనేజర్ అవార్డు అందుకున్న దాసరి రోహిత్ కుమార్ యాదవ్‌ను బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అభినందించారు. దాసరి రోహిత్ కుమార్ యాదవ్ కర్ణాటక రాష్ట్రం యాద్గిర్ ఎస్‌బీఐ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. శనివారం దావనగిరి ఎస్‌బీఐ ప్రాంతీయ కార్యాలయంలో నిర్వ హించిన కార్యక్రమంలో బ్యాంక్ ఉన్నాతాధికారులు రోహిత్ కుమార్‌కు ఉత్తమ ఉద్యోగి అవార్డు అందజేశారు. అసందర్భంగా ఆయన ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అవార్డు అందుకున్న రోహిత్‌కుమార్ యాదవ్‌ను కుటుంబ సభ్యులతో పాటు శ్రేయోభిలాషులు అభినందించారు.

పంటలు ఎండిన రైతులను ఆదుకోవాలి

- రైతు సంఘం రాష్ట్ర నాయకుడు జబ్బార్



ఎండిన వరి పంటలను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

నవతెలంగాణ- వనపర్తి

వరి పంట ఎండిపోయిన రైతులను ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర నాయకుడు ఎండి జబ్బార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం (ఏఐకెఎస్) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్దగూడెం తండాలో ఎండిపోయిన వరి పంటలను రైతు సంఘం బృందం శనివారం పరిశీలన చేసి, రైతులతో మాట్లాడింది. ఈ సందర్భంగా జబ్బర్ మాట్లాడుతూ పెద్దగూడెం తండాలో 20 మంది రైతులకు చెందిన 50 ఎకరాలకు పైగా వరి పంటకు సాగునీరు లేక వరి పంట ఎండిపోయిందన్నారు. బోర్లు ఆధారంగా వరి పంట సాగు చేసిన రైతులు, బోర్లలో నీరు అడుగంటి పోవడంతో సాగునీరు లేక తాండకు సంబంధించిన రైతుల పొలాలు 50 ఎకరాల పైగా పంట నష్టపోయా రన్నారు. ఒక ఎకరాకు 20 వేల రూపాయలు పైగా నష్టపోయారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎండిపోయిన వరి పంటకు ఎకరాకు 20,000 రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, మిగతా పంటలు ఎండిపోకుండా ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాలని వారు డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు రైతులకు నష్టపరిహారం చెల్లించే విధంగా ప్రయత్నం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి.బాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జి దేవేందర్, రైతులు సోమ్లా నాయక్, జామిని ,కోటమ్మ ,నారాయణ నాయక్, బోజ నాయక్, రాధా పాల్గొన్నారు.

వినియోగదారుల చట్టంపై అవగాహన ఉండాలి

- సీనియర్ న్యాయమూర్తి రజని

నవతెలంగాణ- వనపర్తి

ప్రతి పౌరుడు కూడా వినియోగదారుల చట్టంపై అవగాహన కలిగి చెల్లించిన రుసుముకు తగిన వస్తువులను, సేవలను పొందాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి.రజని అన్నారు. అంతర్జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని గ్రామీణ అభివృద్ధి సంస్థలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వినియోగదారుల చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వస్తువులను కొనుగోలు చేసిన మనం చెల్లించిన రుసుముకు తగిన నాణ్యతతో కూడిన వస్తువులు కానీ సేవలు కానీ లభించకపోతే వినియోగదారుల కమిషన్ లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. వినియోగదారుల కమిషన్ లో ఫిర్యాదు చేయాలంటే కచ్చితంగా వస్తువును కొన్న రసీదు ఉండాలని సూచించారు. వస్తువులను విక్రయించడానికి తప్పుదోవ పట్టించే మోసపూరిత ప్రకటనలను ఇచ్చిన సంస్థలపై కూడా వినియోగదారుల కమిషన్ లో ఫిర్యాదు చేస్తే వినియోగదారుల రక్షణ చట్టం ప్రకారం మోసపూరిత ప్రకటనలు ఇచ్చిన వారికి రెండు సం వత్సరాలు జైలు శిక్ష, 10 లక్షల వరకు జరిమానా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఎస్ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్, సఖి కేంద్రం నిర్వాహకురాలు కవిత, సఖీ లీగల్ కౌన్సిల్ డి కృష్ణయ్య పాల్గొన్నారు.

మణిగిల్లలో ఏఐ బోధన ప్రారంభం

నవతెలంగాణ -వనపర్తి రూరల్

పెద్దమందడి మండల పరిధిలోని మనిగిల్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత విద్య విధానాన్ని శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎక్సెల్ జిల్లా మానిటరింగ్ అధికారి మహానంది, మండల విద్యాధికారి బాణం విష్ణు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శాంతన్న, స్థానిక ప్రజాప్రతినిధులు తిరుపతిరెడ్డి ,నరసింహారెడ్డి, శ్రీనివాస్ సాగర్, ముప్పూరి సురేష్ ఏఏపిసి చైర్ పర్సన్ పల్లవి, ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, రాముడు, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ- వనపర్తి రూరల్

రాజనగరంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం పట్టణ అధ్యక్షులు చీర్ల విజయచందర్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 12వ వార్డు రాజనగరం అభివృద్ధి పరచడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత అందరి మీద ఉందని కార్యకర్తలు అందరూ సమిష్టిగా కలిసి పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ బుచ్చన్న, సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణయ్య మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బండి నక్కరాజు, పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
ఆదివారం | మార్చి 16, 2025 | www.navatelangana.com

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయాలని వినతి



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్
పట్టణంలోని డబల్ బెడ్‌రూమ్ ఇండ్లకు మీటర్లు, ప్యానెల్ బోర్డ్లు ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యం కల్పించాలని పంచాయతీరాజ్ డిప్యూటీ ఇంజనీర్ బస్వలింగంకు డబల్ బెడ్‌రూమ్ సొసైటీ సభ్యులు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల 12న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఇండ్ల పట్టాలిచ్చి లబ్దిదారులకు ఇల్లు అప్పచెప్పారని, అదే సమయంలో నాలుగు రోజుల్లో విద్యుత్ మీటర్లు ఫిట్ చేయాలని విద్యుత్ ఏఈకి సొంతంగా నాలుగు లక్షలు ఇస్తానని చెప్పినప్పటికీ ఇప్పటివరకు విద్యుత్ మీటర్లు ఫిట్ చేయలేదని 28 లక్షలు విద్యుత్ కోసం సాంక్షన్ అయినప్పటికీ హౌసింగ్ డిపార్ట్‌మెంట్ నుంచి ఆన్‌లైన్ అవడం లేదని అధికారులు తెలుపుతున్నారని లబ్ధిదారుల సంఘం అధ్యక్షులు ఆంజనేయులు అన్నారు. అంతేకాకుండా డబల్ బెడ్ రూమ్‌ల వద్ద మౌలిక వసుత్తుల కల్పించడానికి అధికారులు తగిన చర్య తీసుకోవాలని బ్లాకుల పైకి వాటర్ సప్లై కోసం పైపులు వేసి వాటికి క్లాంపులు బిగించలేదని, దానివల్ల పైపులు విరిగిపోతున్నాయి. అదేవిధంగా సీసీ రోడ్లు కూడా నిర్మించాలని పేర్కొన్నారు. డబల్ బెడ్‌రూమ్ డెవలప్‌మెంట్ సొసైటీ కార్యదర్శి నరసింహ, ఉపాధ్యక్షురాలు కృష్ణవేణి, బాలకృష్ణ, సుభాన్, గడ్డం కృష్ణ, వినయ్, లలిత, యాదగిరి ఆచారి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సరైన వసతులు కల్పించాలి

- వ్య.కా.స. జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహ



నవతెలంగాణ-మహబూబ్‌నగర్‌డెస్క్
కోడేరు మండల కేంద్రంలోనీ ఉపాధి హామీ కూలీలతో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహ మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శనివారం మండల కేంద్రంలోని ఉపాధి కూలీలను సందర్శించి ఆయన వారితో మాట్లాడారు. ప్రభుత్వం ఉపాధి కూలీలకు సరైన వసతులు కల్పించి వేసవి తీవ్రతాపం నుంచి రక్షించాలన్నారు. ఉపాధి కూలీలకు సరైన వసతులు లేకపోవడంతో ఎండల తీవ్రతాపంతో అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉందని, ఈ విషయంపై అధికారులు చొరవ చూపించి ఉపాధి హామీ పనుల దగ్గర టెంట్లు ప్రథమ చికిత్స పెట్టెను, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచి కూలీలకు వడదెబ్బ తగలకుండా రక్షణ చర్యలు చేపట్టాలన్నారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-తెలకపల్లి
మండల కేంద్రంలోని బీసీ సంక్షేమ బాలుర వసతి గృహంలో కలిసి చదువుకున్న పూర్వ మిత్రుడు ప్రమాదవశాత్తు మరణించడంతో విషయం తెలుసుకున్న తమ తోటి మిత్రులు రూ.40వేల ఆర్థిక సాయం అందించి తమ ఉదార స్వభావాన్ని చాటుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు కుటుంబ సభ్యులు అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామానికి సంబంధించిన అతినారపు శ్రీనివాసులు సాగర్ ఇటీవల ప్రమాదవశాత్తు చనిపో వడంతో వారి కుటుంబానికి శనివారం పూర్వం కలిసి చదువుకున్న తోటి స్నేహి తులు మరణించిన మిత్రుని కుటుంబానికి రూ.40వేల ఆర్థిక సాయం అందజే సినట్లు మిత్రులు నరసింహ గౌడ్, బాలరాజు, మొగులాలు, శ్రీనివాసులు, రవి తెలిపారు. ఆర్థిక సహాయం చేసిన వారికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. పూర్వ మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం చాలా సంతోషంగా ఉందని గ్రామస్తులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎండిన పంటల పరిశీలన



నవతెలంగాణ-తిమ్మాజిపేట
మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో సాగునీరు లేక ఎండిపోయిన పంటలను శనివారం జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. రైతులు శంకర్ నాయక్, గణేష్ సాగుచేసిన మొక్కజొన్న, వరి పంటలను పరిశీలించారు. రైతులు తమ బోర్లలో నీరు తగ్గడం వల్ల పంటలు ఎండిపోయాయని అధికారులకు వివరించారు. ఇప్పలపల్లి గ్రామంలో వరి, మొక్కజొన్న పంటలు దాదాపుగా 23 ఎకరాలు సాగునీరు లేక ఎండిపోయినట్లు మండల వ్యవసాయ అధికారి జిల్లా అధికారికి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగునీరు లేక ఎండిపోయిన పంటల వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తా మని రైతులకు తెలిపారు. ఆయన వెంట ఏడీఏ వాసు టెక్నికల్ పూర్ణచందర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి కమల్ కుమార్, విస్తరణ అధికారి సాయిత, రైతులు ఉన్నారు.

నేడే ఏకలవ్య స్కూల్లో 6వ తరగతి ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ -వెల్దండ
మండల పరిధిలోని గుండాల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆదివారం ఉదయం 10:30 నుంచి 12:30 వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పర్దీప్ కుమార్ తెలిపారు. ఈ మేరకు శనివారం పాఠశాలలోని తరగతి గదులలో విద్యార్థుల హాల్ టికెట్ నెంబర్లను నమోదు చేశారు. దీనికి సంబంధించిన హాల్ టికెట్లు **tsemrs.telangana.gov.in** వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటయని పరీక్ష రాసే విద్యార్థులు హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకుని పరీక్షకు హాజరుకావాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

విజయవంతమైన మెగా రక్తదాన శిబిరం



నవతెలంగాణ - తెలకపల్లి
మండల పరిధిలోని లక్నారం గ్రామంలో గ్రామానికి చెందిన నూకం వరప్రసాద్ జ్ఞాపకార్థం నాగర్‌కర్నూల్ జిల్లా యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం గ్రామంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతమైనట్లు యువశక్తి ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు మహేందర్ తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో 45 యూనిట్ల రక్తదానం చేసినట్లు తెలిపారు. ఆరోగ్య వంతమైన యువతీ యువకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసి రక్తహీనతతో బాధపడుతున్న ఎందరో అభాగ్యులకు ప్రాణదానం చేసి వారి ప్రాణాలను కాపాడాలని వారు కోరారు. కార్యక్రమంలో జిల్లా యువశక్తి ఫౌండేషన్ కమిటీ సభ్యులు నాగేష్, గ్రామ యువకులు, ప్రభుత్వ ల్యాబ్ టెక్నీసియన్స్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌కు చేరిన 'పది' పరీక్ష పత్రాలు



నవతెలంగాణ- వెల్దండ
2025 సంవత్సర 10వ తరగ తి వార్షిక పరీక్ష పత్రాలు వెల్దండ మండల కేంద్రానికి చేరుకున్నాయి. కల్వకుర్తి ఎంఈఓ శంకర్ నాయక్, కాంప్లెక్స్ హెచ్‌ఎం రవీందర్ నాయ క్, ఉపాధ్యాయులు భద్రతా సిబ్బందితో కలిసి వెల్దండ పోలీస్ స్టేషన్‌లో భద్రపరి చారు. త్వరలో జరగనున్న పదవ తరగతి పరీక్షలకు ప్రభుత్వ నిబంధన ప్రకారం ఈ ప్రశ్న పత్రాలను ఆయా పాఠశాలలకు అందజేశారు.

సీతారాముని కళ్యాణం సందర్భంగా తలంబ్రాలు తపాలా ద్వారా పొందవచ్చును

- జిల్లా తపాలా అధికారి సృజన్ నాయక్

పెద్దకొత్తపల్లి : శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని భద్రాచలం సీతరాములవారి కల్యాణ తలంబ్రాలు పోస్ట్ ద్వారా భక్తులకు అందజేయనున్నట్లు నాగర్‌కర్నూల్ తపాలా అధికారి సృజన్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం తపాలా కార్యాలయంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైన తెలిపిన వాటికి రూ.150 చెల్లిస్తే ముత్యాల తలంబ్రాలు పోస్ట్ ద్వారా భక్తులకు అందజేయడం జరుగుతున్నాదని, అదేవిదంగా రూ.450 చెల్లిస్తే గోత్ర నామాలతో పసుపు, కుంకుమ, ముత్యాలు తలంబ్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. పోస్ట్ ఆఫీస్‌లో డబ్బులు చెల్లిస్తే ఇంటివొద్దకే ఆయా తలంబ్రాలు పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నర్సరీల నిర్వహణ పటిష్టంగా ఉండాలి

- డీఆర్‌డీఓ చిన్న ఓబులేసు
- నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి



నవతెలంగాణ-ఊరుకొండ
మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లోని నర్సరీల నిర్వహణ ప్రతిష్ఠంగా ఉండాలని.. నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డీఆర్‌డీఓ చిన్న ఓబులేసు అన్నారు. శనివారం మండల కేంద్రంలో పాటు ఊరుకొండ పేట గ్రామంలోని నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలోని విత్తనాలు నాటిన బ్యాగుల్లో మొలకలు మొలకెత్తకపోతే.. అట్టి బ్యాగుల్లో నాణ్యమైన కొత్త విత్తనాలు గానీ, నారు గానీ నాటి మొక్కలను సంరక్షించుకోవాలని సూచించారు. ఈ వర్షాకాలంలో మొక్కలు నాటుటకు మొక్కలను సిద్ధంగా ఉంచాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్‌లకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణయ్య, ఏపీవో నర్సింహా, ఈసీ జగన్ లాల్, పంచాయతీ కార్యదర్శులు రామస్వామి, ఇబ్రహీం, ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రమోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్కూళ్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్య

- ఆధునిక సాంకేతిక సహాయంతో ప్రాథమిక విద్య బలోపేతానికి జిల్లా విద్యాశాఖ చర్యలు
- జిల్లాలో 13 ప్రాథమిక పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టు ద్వారా అమలు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి
విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) విధానం నాగర్‌కర్నూల్ జిల్లా ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం ప్రారంభమయ్యింది. ఈ పథకాన్ని జిల్లా విద్యాశాఖ 10 మండలాల్లోని 13 ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసింది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల పఠన సామర్థ్యాలను మెరుగుపరిచే లక్ష్యంతో, ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)ను ప్రవేశపెట్టాలని నిర్ణయించబడింది. దీని ద్వారా విద్యార్థుల బుద్ధి వికాసాన్ని పెంపొందించడంతో పాటు, వారి నైపుణ్యాలను మెరుగుపరిచే అవకాశాలు లభిస్తాయని తల్లిదండ్రులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి విద్యను మరింత ప్రభావవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ పైలట్ ప్రాజెక్ట్ కింద బిజినపల్లి మండలంలోని వట్టెం ప్రాథమిక పాఠశాల, చారగొండ మండలంలోని జూపల్లి ప్రాథమిక పాఠశాల, కోడేరు మండలంలోని కొండ్రావుపల్లి ప్రాథమిక పాఠశాల, కొల్లాపూర్ మండలంలోని ప్రాథమిక పాఠశాల ఎల్లూరు, ప్రాథమిక పాఠశాల ఎన్మబెట్ల, పెద్దకొత్తపల్లి మండలంలోని ప్రాథమిక పాఠశాల గండ్రావుపల్లి, ప్రాథమిక పాఠశాల చంద్రకల్, పెంట్లవెల్లి మండలంలోని ప్రాథమిక పాఠశాల కొండూరు, తాడూరు మండలంలోని ప్రాథమిక పాఠశాల ఐతుల్, తెలకపల్లి మండలంలోని ప్రాథమిక పాఠశాల ఆలేరు, తిమ్మాజీపేట మండలంలోని ప్రాథమిక పాఠశాల మారేపల్లి, ప్రాథమిక పాఠశాల చేగుంట, వంగూరు మండలంలోని వంగూర్ ప్రాథమిక పాఠశాలను అధికారులు ఎంపిక చేశారు. ఈ 13 ప్రాథమిక పాఠశాలల్లో 1183 మంది విద్యార్థులు ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యనందిం చేకు ఎంపిక చేసి ఒక్కో పాఠశాలల్లో 5 నుంచి 10 కంప్యూటర్లను సిద్ధం చేశారు. మొత్తం 13 పాఠశాలల్లో 75 కంప్యూటర్లను, హెడ్‌ఫోన్స్, ఇంటర్నెట్ సదుపాయంతో పాటు ఇతర అవసరమైన ఎలక్ట్రానిక్ పరికరాలను ఏర్పాట్లు చేశారు. ఆయా స్కూళ్లలో ప్రత్యేక కంప్యూటర్ ల్యాబ్లు ఏర్పాటు చేసి, విద్యార్థులకు ఎడ్యుటెక్ ఆధారిత శిక్షణ అందించనున్నారు. ఏఐ ఆధారిత లెర్నింగ్ టూల్స్ ద్వారా విద్యార్థుల బలహీనతలను గుర్తించి, వారి సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు టీచర్లు ప్రత్యేక శిక్షణ అందిస్తారు. ఇది విద్యార్థుల వ్యక్తిగత అభ్యాస శైలిను మెరుగుపరచడంలో సహాయపడనుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా విద్యార్థులకు తక్కువ సమయంలో ఎక్కువ నేర్చుకునే అవకాశం లభిస్తుంది. ఏఐ టెక్నాలజీ సహాయంతో వారి నేర్చుకునే విధానాన్ని విశ్లేషించి, వారికి తగిన మార్గదర్శకత ఇవ్వనున్నారు. దీని ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రైవేట్ స్కూళ్ల విద్యార్థులతో పోటీ చేసే స్థాయికి చేరుకుంటారని నిపుణులు అంచనా వేస్తున్నా రు. భవిష్యత్తులో ఈ పైలట్ ప్రాజెక్ట్ విజయవంతమైతే, జిల్లావ్యాప్తంగా మరిన్ని స్కూళ్లలో దీన్ని విస్తరించే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది.

విద్యార్థుల స్థాయిని బట్టి బోధన..

ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో చిన్నారులను ఆకట్టుకునేలా ఏఐ ద్వారా బోధన అందించి, ఎంపిక చేసిన 3, 4, 5వ తరగతుల వారిని అయిదుగురికి ఒక బ్యాచ్‌గా ఏర్పాటు చేసి, ఒక్కో బ్యాచ్కు తెలుగు వాచకం, గణిత అభ్యాసాలపై 20 నిమిషాల వ్యవదిలో ఏఐ పాఠాలను బోధించనున్నాం. ఆ విద్యార్థి అర్థం చేసుకుంటున్నాడా? లేదా అని ఏఐ గుర్తించి అర్థం కాకపోతే సరళమైన మార్గంలో అయ్యిందంటే మరికొంత మెరుగైన పద్ధతిలో బోధన అందిస్తూ, ప్రతి విద్యార్థి అభ్యసన సామర్థ్యాల ప్రమాణాలను మదింపు చేయడంతో పాటు, మునుపటితో పోలిస్తే పురోగతి ఎలా ఉందో పరిశీలించి వారి నివేదికను రూపొందిస్తాం.

- జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి షర్ఫుద్దీన్

విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యం..



3వ, 4వ, 5వ తరగతుల్లో ప్రాథమికస్థాయి విద్యార్థుల్లో ఆశించిన స్థాయిలో అభ్యసనా సామర్థ్యాలు. చతుర్విధ ప్రక్రియల్లో వెనుకబాటుకు గురవుతున్నారు. ఇప్పటికే పలు రకాల కార్యక్రమాలు అమలు చేస్తున్నా ఫలితాలు మెరుగుపడటం లేదు. ఈ నేపథ్యంలో కృత్రిమ మేధ సాయంతో విద్యార్థుల్లో మెరుగైన సామర్థ్యాల కోసం చర్యలు తీసుకుంటున్నాం. జిల్లాలో 13 పాఠశాలలను ఎంపిక చేయగా, ఆయా తరగతుల్లో వెనుకబడిన సీ-గ్రేడ్ విద్యార్థులను గుర్తించి, ఆ విద్యార్థులకు ఈకే-స్టెప్ అనే కంపెనీ సహకారంతో ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా ఏఐ బోధన అందిస్తాం. ఇందుకోసం ఆ పాఠశాలల్లో లేదా పక్కన ఉన్న ఉన్నత పాఠశాలల్లోని కంప్యూటర్లను ఉపయోగించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విద్యను అందించి, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఆంగ్ల, గణిత సామర్థ్యాలను మెరుగుపరిచేం దుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో ఎంపిక చేసిన 13 పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టు ద్వారా విద్యార్థులకు ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్(ఏఐ) విద్యా బోధన అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం.

- ఏ.రమేష్ కుమార్ జిల్లా విద్యాశాఖ అధికారి నాగర్‌కర్నూల్.

విద్యాబోధనలో (ఏఐ) సాంకేతిక విప్లవం

- కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి



నవతెలంగాణ- తెలకపల్లి
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన కృత్రిమ మేధ(ఏఐ) ద్వారా విద్యాబోధనలో సాంకేతిక విప్లవం ప్రారంభమైందని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం విద్యా బోధనలో భాగంగా పైలట్ ప్రాజెక్ట్‌లో సెలక్ట్ అయిన మండల పరిధిలోని ఆలేరు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏఐ ల్యాబ్‌ను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అమృతమ్మతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల పల్లెల్లో చదివే విద్యార్థులకు సాంకేతికతను దగ్గర చేస్తూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఏఐ ద్వారా విద్యాబోధనలో చదువులో వెనుకబడిన విద్యార్థులంతా ప్రతి రోజూ బడికి హాజరై చక్కగా కృత్రిమ మేధ సహకారంతో సామర్థ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు జి.బాలయ్య, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బచ్చన్న, సత్యనారాయణ, యాక్టివ్ ఉపాధ్యాయులు బాలకృష్ణ, సీఆర్పీ శ్యాం సుందర్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా కాన్సిరాం జయంతి



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్
కోడేరు మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్సిరాం 91వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బహుజన్ సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు జై భీమ్ శంకర్ సభ అధ్యక్షులుగా నియ మించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ కోడేరు మండల అధ్యక్షులు ఆది దానయ్య, బీఎస్‌జేసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆది సోమనాథ్, పూలే-అంబేద్కర్ జాతర కోడేరు మండల అధ్యక్షులు మిద్దె రామకృష్ణ, మాజీ వార్డు సభ్యులు ఆది రాజు, దళిత నాయకులు యాపచెట్టు లాలు, ఆది మూడిండ్ల బాలకృష్ణ, లక్ష్మీకాంత్, మిద్దె బాబు, దేవరపాగ పవన్, మిద్దె ఆటో రాజు, మిద్దె భాస్కర్, పెద్దలు హనుమంతు ఆయన చిత్రపటానికి వేసి నివాళులర్పించారు.

నేడు రక్తదాన శిబిరం

నవతెలంగాణ-చారకొండ
మండల కేంద్రంలో జెల్ల రాములు-చెన్నమ్మ వారి జ్ఞాపకార్థకంగా ఆదివారం మిత్ర బ్లడ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నారు. ఉదయం 10గంటలకు చారకొండ మెయిన్ రోడ్డు అంబేద్కర్ విగ్రహం పక్కన నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో అందరూ తమ వంతుగా, మానవత్వంతో బాధితుల కోసం రక్తదానం చేసి బాధితులకు పునర్జన్మను ఇవ్వాలని, ప్రతి ఒక్కరు ముందుకు రావాలని జెల్ల జంగయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

పెరుగుతున్న ఉష్ణోగ్రతలు ఎండ తీవ్రత అధికం

నవతెలంగాణ- చారకొండ
మండల కేంద్రంలో పరిధిలోని పలు గ్రామాలలో ఎండలు మండిపోతున్నాయి. మార్చి రెండో వారంలోనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు 38 డిగ్రీలకు చేరుకున్నాయి. ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో పాటు వడగాల్పులు వీస్తున్నాయి. ఉదయం 11గంటల నుంచి 3 గంటల వరకు ఎండకు బయటికి వెళ్ళొద్దని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. రానున్న రోజులలో ఉష్ణోగ్రతలో క్రమంగా పెరిగే అవకాశాలున్నందున ఎండ వేడికి ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. బయటికి వెళ్లేటప్పుడు వెంట నీళ్ల బాటిల్, చల్లని పానీయాలు, పలు జాగ్రత్తలు పాటించాలి.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-మహబూబ్‌నగర్‌డెస్క్
బిజినపల్లి మండలంలోని ఖానాపూర్‌లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. డీఈవోగా విద్యార్థిని జి.జయశ్రీ, ఎంఈవోగా ఎన్.నరేందర్, ప్రధానోపాధ్యాయురాలిగా ఏ.అశ్వితలు వ్యవహరించారు. విద్యార్థులను ఉద్దేశించి ఎంఈవో రఘునాథ్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులు స్వీయ క్రమశిక్షణతో నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడానికి స్వయం పరిపాలన దినోత్సవం అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించి ప్రోత్సహకాలను అందజేసినట్లు హెచ్‌ఎం దెండి రాజారెడ్డి తెలిపారు. విద్యార్థులను అభినందించిన వారిలో పాలెం స్కూల్ కాంప్లెక్స్ జీహెచ్‌ఎం సయ్యద్ మొయినుద్దీన్, ఉపాధ్యాయులు వెంకటనరసమ్మ, సునీత ప్రతాప్, శ్రీనివాసులు, శాంత, కిరణ్మయి, అరుణకుమారి, స్నేహలత, అమ్మ ఆదర్శ కమిటి చైర్పర్సన్ కిష్టమ్మలు ఉన్నారు.

బస్ సౌకర్యం లేక గిరిజన ప్రజలు ఇబ్బందులు

- జిల్లా గిరిజన సంఘం అధ్యక్షుడు ఎస్.అశోక్



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి
మండల పరిధిలోని వేడుక రావుపల్లి తండాలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గ్రామ సమస్యలు పరిష్కార మార్గాలు అనే అంశంపై శనివారం జిల్లా గిరిజన సంఘం అధ్యక్షుడు ఎస్.అశోక్, మండల సీపీఐ(ఎం) కార్యదర్శి ఎం.దశరథం తాండావాసుల ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండాలో సీసీ రోడ్ల నిర్మాణాలు లేకపోవడం వల్ల గుంతల మాయం కావడంతో నీరు నిలిచి దోమలు పెరిగి విషజ్వరాలు ఇబ్బందులు పడుతున్న గ్రామ నాయకులు గానీ, ఏఎన్ఎంలు కానీ పట్టించుకోవడంలేదని ఏఎన్ఎంలు వారానికి ఒకసారి కూడా గ్రామానికి రావడంలేదని డాక్టర్ ఎవరో మాకు తెలియదని గ్రామస్తులు తెలిపినట్లు వారు అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాలంటే 16 కిలోమీటర్ల దూరంలో ప్రభుత్వ ఆస్పత్రులున్నాయి. ఇటు హెల్త్ ఏఎన్ఎంలు పట్టించుకోకపోవడం వల్ల విషజ్వరాల వలన గిరిజనుల ఇబ్బంది పడాల్సివస్తుందని తమ ఆవేదన తెలిపారని, వృద్ధప్య పెన్షన్లు తీసుకోవాలన్న కొల్లాపూర్‌కు వెళ్లాలంటే ఆ తండాకు బస్సు సౌకర్యం లేదని మారేడు మాన్‌దీన్నేకు వెళ్లాలన్న 3 కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లాల్సి వస్తుందని ఆ వృద్ధాప్య పింఛన్ దారులు వాపోతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు, రాజకీయ నాయకులు, మాజీ సర్పంచులు స్పందించి మంత్రి జూపల్లి కృష్ణారావు కు సమస్యలు తెలియపరచి పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు.

మహబూబ్‌నగర్ డెస్క్ : కొల్లాపూర్ మండలం, యన్మన్‌బెట్ల గ్రామంలో ఉన్న వీరమనాయిని చెరువును సీపీఐ(ఎం) గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి జల్లాపురం సురేందర్ మాట్లాడుతూ కూతవేటు దూరంలో సింగోటం (శ్రీవారి సముద్రం) రిజర్వాయర్ నీటితో నిండుకుండలా దర్శనమిస్తున్న.. 3 కిలోమీటర్ల దూరంలో యన్మన్‌బెట్ల గ్రామంలో ఉన్న వీరమనాయిని చెరువుకు సాగునీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఈ చెరువుకు సాగునీరు అందిస్తే సుమారు 500 ఎకరాల వరకు రైతులు పంటలు పండించుకునే అవకాశం ఉందని, గ్రామంలో ఉన్న సుమారు 300 మత్స్యకార కుటుంబాలు చేపల వేట చేస్తూ జీవనం కొనసాగించవచ్చని, అదేవిధంగా చెరువు పక్కనే ఉన్న చింతలపల్లి, నరసింహపురం గ్రామాలతో కలిపితే మొత్తం సుమారు 3వేల ఎకరాల వరకు పంటలు పండుతాయన్నారు. ఇప్పటికైనా తక్షణమే స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించి వీరమనాయిని చెరువుకు సాగునీరు అందించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు కురుమయ్య గౌడ్, భాష, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ డెస్క్ : కోడేరు ప్రజల సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పి.నరసింహ అన్నారు. మండల కేంద్రంలోని గుట్ట కాలనీలో శనివారం ప్రజా సమస్యలు అధ్యయనం చేయడంతో పాటు ప్రజా సంఘాల సభ్యత్వం చేర్పించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా సంఘాల నాయకులు డ్యాగ కృష్ణయ్య, వి.నరేష్, వి.సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన



నవతెలంగాణ-మహబూబ్‌నగర్‌డెస్క్
విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు వేదికగా నిలుస్తాయని, విద్యార్థులు బంగారు కలలు కనాలని, వాటిని సాకారం చేసుకునేందుకు ప్రయత్నించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవికుమార్ అన్నారు. బిజినపల్లి మండలంలోని పాలెం శ్రీ గాయత్రి హైస్కూల్లో శనివారం విద్య వైజ్ఞానిక ప్రదర్శనను డీఈఓ ప్రారంభించారు. సరస్వతీ మాత చిత్రపటానికి పూజల అనంతరం వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభించారు. వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు ఉత్సాహంగా 135 రకాల నైపుణ్యాలను కనబరిచారు. డీఈఓ మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలకు పరిమితం కాకుండా ఆలోచనలకు పదును పెడితే వినూత్నమైన ఆలోచనలు సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టే అవకాశం వస్తుందన్నారు. సుస్థిరమైన భవిష్యత్తు కోసం శాస్త్ర సాంకేతికత, స్వయం ఉపాధి, శాస్త్ర ప్రయోగాల ఉపయోగాలు వంటి ప్రదర్శనలు విద్యార్థుల సృజనాత్మకశక్తిని ప్రతిబింబించేలా నిర్వహించాలన్నారు. మాజీ ఎంపీపీ శ్రీని వాగ్ గౌడ్ మాట్లాడుతూ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను భావి సైంటిస్టులుగా మార్చేందుకు ఈ వైజ్ఞానిక ప్రదర్శన ఎంతో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. రిటైర్డ్ డీఎంహెచ్‌ఓ డా.గోపాల్ మాట్లాడుతూ ఒక ప్రాంతం సైన్స్, టెక్నా లజీ పరంగా అభివృద్ధి చెందితేనే నిజమైన అభివృద్ధి గా పరిగణించాల్సిఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు రఘునాథ శర్మ, భాస్కర్ రెడ్డి, క్లస్టర్ హెడ్ మాస్టర్ మైనోద్దీన్, రిటైర్డ్ ఉపాధ్యాయుడు దాడి సురేందర్, పాఠశాల కరస్పాండెంట్ ముస్తాక్ అహ్మద్, ప్రిన్సిపాల్ రఫీ అహ్మద్, ఉపాధ్యాయులు స్వాతి, రాజు, మాధురి, రంజిత, జిలాని, మునిరా పాల్గొన్నారు.

రైతులకు రైతు భరోసా ఇవ్వాలి

- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సహాయ కార్యదర్శి వార్ల వెంకటయ్య

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి
రైతులందరికీ రుణమాఫీ పూర్తి చేసి, రైతులకు రైతు భరోసా ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సహాయ కార్యదర్శి వార్ల వెంకటయ్య డిమాండ్ చేశారు. శనివారం తాడూరు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం తాడూరు గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయన హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా రైతులకు తీవ్ర అన్యాయనీకి చేస్తున్నారు. ఇప్పటికైనా త్వరగా తిను పూర్తి చేసి రైతులకు అందరికీ రైతు భరోసాన్నిధులు ఇవ్వాలని రైతులకు సింగిల్ విండో బ్యాంకుల ద్వారా సబ్సిడీ వ్యవసాయ పనిముట్లను ఇవ్వాలని ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం, ఏఐకేఎస్ తాడూరు గ్రామ శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి వార్ల వెంకటయ్య, మారేడు శివశంకర్, పాల్గొన్నారు. తాడూరు గ్రామ శాఖ అధ్యక్షులుగా వెన్నుపోతుల పెద్ద కుర్మయ్య, తాడూరు గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శిగా గొర్ల సత్యం, తాడూరు గ్రామ శాఖ ఉపాధ్యక్షులుగా గడ్డం రాములు, ఏ.కురుమయ్య, చెన్నమ్మ బక్కయ్య, సంఘంమొల్ల రాములు, సభ్యులు, మంచెల కురుమయ్య మేస్త్రీ, ఎ.చిన్న కుర్మయ్య, ఏం.యాదయ్య, ఏం.ప్రసాదు, ఎ.సిద్ధు, అభిలాష్ పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా 20వ వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-ఇటిక్యాల

జోగుళాంబ గద్వాల్ జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలోని ఎర్రవల్లి శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ సీబీఎస్ఈ స్కూల్ నందు 20వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ ఐఏఎస్ విచ్చేశారు. వీరితోపాటు ఎర్రవల్లి మండల రెవెన్యూ ఆఫీసర్ నరేష్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన కలెక్టర్ బి.యం.సంతోష్ (ఐఏఎస్) జోగులాంబ గద్వాల జిల్లాలోనే మొట్టమొదటి సీబీఎస్ఈ పాఠశాలను ప్రారంభించిన శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ సీబీఎస్ఈ పాఠశాల చైర్మన్ శ్రీ వీర గోవర్ధన్ రెడ్డిని ప్రశంసిస్తూ, ప్రతి ఒక్కరూ జీవితంలో ప్రయత్నిస్తూనే ఉండాలి, ఎందుకంటే నేను కూడా యూపీఎస్సీ అభ్యసిస్తున్నప్పుడు మూడు సార్లు ప్రయత్నిస్తూ విఫలమయ్యాను ఆ తర్వాతే నేను ఒక ఐఏఎస్ ఆఫీసర్‌గా మీ ముందు నిలబడ్డానని అన్నారు. జీవితంలో ఒక ఆశయం అంటూ ఉండాలి దానికోసం ప్రయత్నిస్తూనే ఉండాలి, మనం వచ్చే చోటు చిన్నదైనా కానీ మనం సాధించాలి అనుకున్న గమ్యం మాత్రం పెద్దగానే ఉండాలి ఎప్పుడు కూడా ఆ ప్రయత్నాన్ని మర్చిపోకూడదు. నాకు పిల్లలతో మాట్లాడడం, పిల్లలతో గడపడం చాలా ఇష్టం. అందుకే మన పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి ఆహ్వానించిన వెంటనే నేను తప్పకుండా వస్తానని చెప్పాను.పాఠశాలపై రాసిన గీతాన్ని ఆవిష్కరించిన ముఖ్యాతిథి.వచ్చిన గౌరవ అతిథులైన కలెక్టర్ పాఠశాల చైర్మన్ శ్రీ వీర గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ వీర శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మధులిక రెడ్డి, సంస్కార్ స్కూల్ కరస్పాండెంట్ సంధ్య శ్రీనివాసరెడ్డి. మెమెంటో ఇచ్చి శాలువాతో సత్కరించారు.అనంతరం చదువులో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహు మతులు అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థుల నృత్యప్రదర్శన ఎంత గానో అలరించాయి కార్యక్రమంలో సంబరాలు అంబరాన్ని అంటాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీ వీర గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ శ్రీ వీర శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ శ్రీమతి మధులిక రెడ్డి, సంధ్యారెడ్డి, ప్రిన్సిపాల్ నందిని కేని, అధ్యాపక బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చలో పార్లమెంటును జయప్రదం చేయండి: సీఐటీయూ

నవతెలంగాణ - జోగులంబ గద్వాల



రవాణా రంగాన్ని రక్షించుకోవడానికి కార్మికుల సమస్యల పరిష్కారానికి మార్చి 24న జరిగే చలో పార్లమెంటును జయప్రదం చేయాలని తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) జిల్లా అధ్యక్షులు మశపోగు వెంకటేశ్వర్లు కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో డీసీఎం ఆటో కార్మికులతో కలిసి చలో పార్ల మెంట్ కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2019 మోటార్ వాహనాల చట్టానికి చేసిన సవరణల వల్ల రవాణా రంగా ఉనికికే ప్రమాదం ఏర్పడిందన్నారు. రవాణా రంగ కార్మికులు ఇరవై నాలుగు గంటలు రోడ్లపై వాహనాలు నడుపుతూ జీవనాన్ని కొనసాగిస్తున్నారని వారికి కనీస వేతనాలు చట్టబద్ధ సౌకర్యాలు సామాజిక సంక్షేమ చట్టం వంటివి ఏమీ అందుబాటులో లేవన్నారు. ఈ మధ్యకాలంలో రవాణా రంగ కార్మికులపై విపరీతంగా దాడులు పెరిగాయన్నారు. ఒకవైపు నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి విద్య వైద్యం ఖర్చులు భరించలేనంతగా మారాయని,కార్మికులు పొద్దున్నుంచి రాత్రి వరకు కష్టపడే పని చేసిన కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. రవాణా రంగాన్ని కాపాడుకోవడానికి కార్మిక సంక్షేమం భారీగా పెరిగిన పెనాల్టీలు తగ్గింపు ఆత్మగౌరవంతో విధులు నిర్వహించే పరిస్థితులు కల్పించాలని ఎన్నోసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రవాణా రంగ కార్మికులపై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా 2025 మార్చి 24న చలో పార్లమెంటరీ కార్యక్రమానికి పిలుపునిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి రవాణా రంగ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డీసీఎం ఆటో కార్మికులు మహేష్, హరిబాబు, గోపాల్ కృష్ణ, నిజాముద్దీన్, హనీఫ్, తిరుమల్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కాన్షీరాంకి ఘన నివాళి

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

దేశ రాజకీయాల్లో కాన్షీరామ్ ప్రవేశం గొప్ప సంచలనమని, అంబేద్కర్ కలలు నిజం చేయడానికి ఆకలింపు చేసుకున్న రాజనీతి శాస్త్రజ్ఞుడనీ ప్రజా సంఘాల నాయ కులు అన్నారు.జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బహుజన రాజ్య సమితి, ప్రజా సంఘాల అధ్వర్యంలో కన్షీరామ్ జయంతిని నిర్వహించారు. జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య సీనియర్ బహుజన ఉద్యమకారులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగర్ దొడ్డి వెంకట్రాములు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు,ప్రజాఫ్రంట్ నాయకులు ప్రభాకర్,అతికూర్ రహిమన్ లతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు..అనంతరం మాట్లాడుతూ ఈ దేశాన్ని పాలించడమే లక్ష్యంగా రాజ్యాధికారం వైపు వెళ్తేనే బహుజనులకు భవిష్యత్ ఉంటుందని స్పష్టం చేసిన కాన్షీరామ్ ఆయన మరణించిన ఆయన ఆశయం మరణించలేదన్నారు.కార్యక్రమంలోబహుజన రాజ్యసమితి నాయకులు వాల్మీకి, వినోద్,కొళ్ల ఉస్సేన్,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగర్ దొడ్డి వెంకట్రాములు, కాంగ్రెస్‌సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు,ప్రజాఫ్రంట్ నాయకులు ప్రభాకర్,అతికూర్ రహిమన్, బహుజన రాజ్యసమితి నాయకులు వాల్మీకి, వినోద్,కొళ్ల ఉస్సేన్,టిఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ఉప్పేర్ సుభాన్,బసవరాజు, యువజన కాంగ్రెస్ గద్వాల నియోజకవర్గ జనరల్ సెక్రటరీ ధరూర్ రవి,టవర్ మక్బూల్, కృష్ణ,నాగన్న,దామోదర్, రహిమతుల, దానయ్య,బహుజన రాజ్య సమితి నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, అఖిలపక్ష నాయకులు తదితరులు ఉన్నారు.

రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం.



ధరూర్ : ధరూర్ మండల పరిధిలోని జోగులాంబ బహుజనులకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని బహుజన్ సమాజ్ పార్టీ ధరూర్ మండల ప్రధాన కార్యదర్శి దేవన్న అన్నారు. శనివారం మండల పరిధిలోని సోంపురంలో బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు దివంగత కాశీరాం 91వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యకర్తలు ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహనీయులైన చత్రపతి మహారాజ్, సావిత్రిబాయి పూలే,మహాత్మ జ్యోతిబాపూలే, నారాయణ గురు, పెరియార్ రామస్వామి నాయకర్ ల ఆశయాలను నెరవేర్చిన యోధుడు మాన్యశ్రీ కాన్సీరామ్ ని అన్నారు. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం అని నిరూపించిన సోషల్ ఇంజనీరింగ్, రాజనీతిజ్ఞుడు మాన్యవర్ కాన్షిరాం అని ఆయన సేవలను కొని యాడారు. ఒక మహిళను దేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి నాలుగు సార్లు ముఖ్యమంత్రి పీటమెక్కించిన యోధుడు కాన్సీరామ్ గారని అన్నారు.మండల్ కమిషన్ కొరకు నాటి ప్రధానిపై అల్టిమేట్ జారీ చేసి.. బీసీలకు రిజర్వేషన్ సాధించిన ఘనత కేవలం కాన్సీరామ్ గారికే చెబుతుందని సందర్భంగా ఆయన అన్నారు.దేశంలో ఎక్కువ జనాభా ఉన్న బిసిలకు ఒక రాజకీయ పార్టీ ఉండాలని బహుజన్ సమాజ్ పార్టీ పెట్టారానీ అన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు డ్రైవింగ్ కోర్సు ఉచిత శిక్షణ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

హెవీ మోటర్ వాహనం ,తేలికపాటి మోటార్ వాహనం) డ్రైవింగ్ కోర్స్ శిక్షణ కోసం బీసీ నిరుద్యోగ యువతీ యువకుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యం.పి. రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ డ్రైవింగ్ శిక్షణ కాలం 38 రోజులు ఉంటుందని శిక్ష పూర్తి అయిన తర్వాత అర్హత కలిగిన అభ్యర్థులకు సంబంధిత రవాణా సంస్థ పర్మినెంట్ లైసెన్స్ ఉచితంగా అందిస్తుందని, అభ్యర్థులకు భోజనం మరియు ఉచిత సౌకర్యం కూడా హకీంపేట హైదరాబాద్ లోని TA & ZSTC ద్వారా అందించబడుతుందని తెలిపారు. డ్రైవింగ్ శిక్షణ కోసం 8వ తరగతి ఉత్తీర్ణత కలిగి, 18 నుండి 45 సంవత్సరాల వయసు గలవారు 20 నుంచి 45 సంవత్సరాల వయసు గలవారు దరఖాస్తు చేసుకోవచ్చునీ తెలిపారు.ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం గ్రామీణ ప్రాంతంలో రూ.1.50 లక్షలు పట్టణ ప్రాంతం రూ. 2.00 లక్షలు, 3 పాస్ పోర్ట్ సైజ్ ఫొటోస్, లెర్నింగ్ లైసెన్స్ లను దరఖాస్తుతో పాటు అన్ని సర్టిఫికెట్స్ ని సంబంధిత జిల్లా బీసీ. అభివృద్ధి కార్యాలయానికి ఈ నెల 15 నుండి 31వ తేది సాయంత్రం 5.00 గం. వరకు సమర్పించవలసిందిగా కోరారు.ఈ సదవకాశాన్ని నిరుద్యోగ యువతి యువకులు ట్రాన్స్ జెండర్లు వినియోగించుకోవాల్సిందిగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రమేష్ బాబు ఈ సందర్భంగా తెలిపారు .మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 988594040 అబ్దుల్ హఫీజ్ ను సంప్రదించాలని కోరారు.

విద్యార్థులు నిరంతర శ్రమతో లక్ష్యాన్ని సాధించాగలం

• కలెక్టర్ బి ఎం సంతోష్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

విద్యార్థులు తమ ప్రతిభను పట్టుదల, నిరంతర శ్రమ, దృఢసంకల్పం పెంపొందించుకుంటే, జీవితంలో ఏ లక్ష్యమైనా సాధించగలరని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.శనివారం ఎర్రవల్లిలోని సరస్వతి ఇంటర్నేషనల్ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సరస్వతి ఇంటర్నేషనల్ పాఠశాల గ్రామీణ ప్రాంతంలోని పాఠశాలగా అభివృద్ధి చెందినట్లు తెలిపారు. 2009 నుంచి ప్రతి సంవత్సరం 100శాతం ఫలితాలను సాధిస్తున్న ఈ పాఠశాల, ఈ ఏడాది కూడా అదే విజయాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. కలెక్టర్ తమ విద్యాభ్యాసం, %ఖూరాజ% సాధన అనుభవాలను విద్యార్థులతో పంచుకుంటూ, "కలలు కనే ప్రతి ఒక్కరూ వాటిని నిజం చేసుకునే ధైర్యం, పట్టుదల కలిగి ఉండాలన్నారు. మీరు ఎక్కడి నుండి వచ్చారో కాదు, మీ లక్ష్యం ఎంత గొప్పదో, దాని కోసం ఎంత కృషి చేస్తున్నారో అదే నిజమైన విజయాన్ని నిర్దేశిస్తుందని అన్నారు. విద్యార్థులు చదువులో మాత్రమే కాకుండా, క్రీడలు, శారీరక విద్య, మౌలిక నైపుణ్యాల్లో కూడా అభివృద్ధి సాధించాలని సూచించారు. ఇప్పటి తరం



విద్యార్థులు ఫలితాల్లో తక్కువ మార్కులు వచ్చాయని,10వ తరగతి, 12వ తరగతిలో విఫలమయ్యారని నిరాశకు లోనవ్వడం, మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఓటమిని స్వీకరించి, దాన్ని సవాల్‌గా తీసుకొని కృషి చేస్తే విజయాన్ని సాధించవచ్చని అన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రతి ఒక్కరూ కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలని, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి తాజా సాంకేతికతలను నేర్చుకోవడం ద్వారా విద్యలో మరింత ఉత్తమంగా రాణించవచ్చని సూచించారు.తల్లిదండ్రులు పిల్లల ప్రతిభను గుర్తించి,వారి అభివృద్ధికి అండగా నిలవాలని కలెక్టర్ సూచించారు. సరైన ప్రోత్సాహం అందించడంతో విద్యార్థులు సమగ్రంగా ఎదిగి విజయాన్ని సాధించగలరని తెలిపారు.అనంతరం గత ఏడాదిలో 10వ తరగతి టాపర్ తల్లిదండ్రులకు కలెక్టర్ మిమెంటో అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేష్, పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



కృత్రిమ మేధస్సు ద్వారా బోధన ప్రభావంతంగా తీర్చిదిద్దవచ్చు

• జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వ పాఠశాలల్లో కృత్రిమ మేధస్సు వినియోగం ద్వారా బోధనను మరింత ప్రభావవంతంగా తీర్చిదిద్దుతున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు.శనివారం ఎర్రవల్లి మండలంలోని కొండేర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎఫ్.ఎల్.ఎన్ ఏఎక్స్ఎల్ కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించి,విద్యార్థులకు అందుతున్న సదుపాయాలను పరిశీలించారు. ఆధారిత బోధన పద్ధతులను వీక్షించి, ఉపాధ్యాయులకు సూచనలు అందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యాసాన్ని ఆకర్షణీయంగా, ఇంటరాక్టివ్‌గా మార్చేందుకు %ూక్మీ% కీలకంగా సహకరిస్తుందని



అన్నారు.విద్యార్థుల స్థాయిని అంచనా వేసి,వారికి అనుకూలమైన అభ్యాస విధానాలను రూపొందించి, బోధనను మరింత ప్రభావవంతంగా చేస్తుందని పేర్కొన్నారు.26 ప్రభుత్వ పాఠశాలల్లో పైలట్ ప్రాజెక్టుగా తరగతులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఫౌండషనల్ లిటరసీ, న్యూమెరసీ ప్రాథమిక విద్యా స్థాయిలో ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ ఆధారిత డిజిటల్ పద్ధతుల ద్వారా ప్రాథమిక స్థాయిలో రాయడం, చదవడం, సంఖ్యా పరమైన విజ్ఞానాన్ని పెంపొందించుకుంటారని తెలిపారు.పాఠశాలల్లో కంప్యూటర్లు,ఎలక్ట్రానిక్ పరికరాలు,పూర్తి స్థాయి ఇంటర్నెట్ సౌకర్యం అందుబాటులో ఉండాలని ఉపాధ్యాయులకు సూచించారు.పాఠశాలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థుల కోసం సమర్థవంతంగా ఉపయోగించాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తహీల్దార్ నరేష్,ఎంఈవో అమీర్ పాష, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు,జిల్లా కోఆర్డినేటర్ ఎస్తర్ రాణి,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్‌ను పర్మినెంట్ చేయాలి : సీఐటీయూ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఐసీడీఎస్ లో పనిచేస్తున్న అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ ను వెంటనే పర్మినెంట్ చేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) జిల్లా ప్రధాన కార్యదర్శి ఏమేలమ్మ డిమాండ్ చేశారు శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో DWOకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దశాబ్దాల నుండి ఐసిడిఎస్ లో అంగన్వాడీ హెల్పర్స్ గా పనిచేస్తూ గర్భిణీలకు చిన్నారులకు విశేషమైన సేవలు అందిస్తున్న మమ్మల్ని వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ ద్వారా అంగన్వాడీలు అందిస్తున్న సేవలను గుర్తించి సుప్రీంకోర్టు గుజరాత్ హైకోర్టులు సైతం పర్మినెంట్ చేయాలని సూచనలు చేశారన్నారు. కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ సేవలను వినియోగించుకుంటున్నాయి కానీ పర్మనెంట్ చేయకుండా,అదనపు పని బారాలతో ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో నూతన విద్యా విధాన చట్టాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తున్నదని, ఈ నిర్ణయాన్ని వెంటనే వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే పిఎంశ్రీ పథకాన్ని వెంటనే రద్దు చేసి అంగన్వాడీ లను పర్మినెంట్ చేయాలనే డిమాండ్ తో ఈనెల 18న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాను నిర్వహిస్తున్నామన్నారు. ఈ ధర్నాకు జిల్లాలోని అంగన్వాడీలు హెల్పర్లు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పద్మమ్మ, రూపశ్రీ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ, జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి : టీఎస్‌యూటీఎఫ్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గత రెండున్నర సంవత్సరాలుగా ట్రెజరీల్లో ఆమోదం పొంది ఇ కుబేర్ లో పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమేష్ డిమాండ్ చేశారు. ఆఫీస్ బేరర్స్ సమావేశంలో రమేష్ మాట్లాడుతూ గత రెండేళ్ళుగా సెలవు జీతాలు, సప్లిమెంటరీ వేతనాలు, మెడికల్ బిల్లులు, జిపిఎఫ్, పెన్షన్, టిఎస్ జిఎల్ఐ తదితర బిల్లులు విడుదల కాకపోవడంతో ఉద్యోగులు, గత మార్చి నుండి రిటైరైన ఉద్యోగులకు గ్రాట్యుటీ, కమ్యుటేషన్ మొత్తాలను చెల్లించకపోవడం వల్ల పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. బకాయి పడిన నాలుగు వాయిదాల డిఎలు వెంటనే ప్రకటించాలని, పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించి ఉద్యోగ సంఘాలతో చర్చించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీఓ 317 బాధితులకు న్యాయం చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పాత విధానాన్ని కొనసాగించడం విచారకరమన్నారు. జిఒ 317 ను సవరించి బాధితులందరికీ న్యాయం చేయాలని రమేష్ డిమాండ్ చేశారు. సీపీఎస్ రద్దు చేయాలని, 2003 డియస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని



డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి గోపాల్,కోశాధికారి వెంకటరమణ కార్యదర్శులు చక్రధర్,చంద్రకాంత్, తిలక్, రాజశేఖర్, ఆంజనేయులు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా యాదగిరి నియామకం

నవతెలంగాణ ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లాలోని దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సంగారెడ్డి జిల్లాకు చెందిన తలారి యాదగిరిని నియమించారు .ఈ మేరకు శనివారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జరిగిన దళిత జర్నలిస్టు ఫారం రాష్ట్ర మహాసభల సందర్భంగా దళిత జర్నలిస్టు పోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్ , దళిత జర్నలిస్టుల ఫోరం నూతన రాష్ట్ర అధ్యక్షుడు బండారు రాజు,అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడరు మునగారి కృష్ణ,చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన యాదగిరి మాట్లాడుతూ దళిత జర్నలిస్టుల హక్కుల సాధన కోసం తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన దళిత జర్నలిస్టు ఫోరం సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు. అనంతరం ఆయనను జర్నలిస్టు ఫోరం సభ్యులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుష్, గ్రేటర్ హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ మీసాల ఎల్లేష్, దళిత జర్నలిస్ట్ ఫారం సభ్యులు వెంకటన్న, అనిల్, ఆంజనేయులు, ఈశ్వర్, ప్రవీణ్, మురళి, తదితరులు పాల్గొన్నారు.



నిరంతరం పోరాడే ఏకైక శ్రామికులు జర్నలిస్టులు

• జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్.కిషోర్

నవతెలంగాణ ధరూర్

గద్వాల జిల్లా కేంద్రంలోని జరిగిన దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర మహాసభలకు ముఖ్య అతిథిగా జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్.కిషోర్ హాజరవ్వడం జరిగినది ఆర్.కిషోర్ గారు మాట్లాడుతూ. ప్రభుత్వాలకు ప్రజలకు వారధిగా ఉంటూ సమాజాభివృద్ధి కోసం నిరంతరం పోరాడే ఏకైక శ్రామికులు జర్నలిస్టులు అని అన్నారు. జర్నలిస్ట్ ల సమస్యలను తీర్చేందుకు, వారి అభ్యున్నతకై నిరంతరం కృషిచేస్తానని ఈ సందర్భంగా వారన్నారు .భవిష్యత్తులో కూడా రాష్ట్ర దళిత జర్నలిస్ట్ ఫోరమ్ గొప్ప స్థాయికి ఎదగాలని అని తెలియజేశారు. జర్నలిస్టుల వారి సమస్యలు తెలుసుకుని వారికి ఏమైనా సమస్యలున్న ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వారికి కావాల్సిన సమస్యలన్నీ తీర్చాలని దళితుల పట్ల ఇతరులు చిన్నచూపు చూడకుండా దళితులను కూడా సమానంగా చూడాలని ప్రసంగించారు.అనంతరం రాష్ట్ర జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు కాశపోగు జాన్ ఆర్.కిషోర్ ని శాలువా పూలమాలతోని సన్మానించారు. కార్యక్రమంలో ఆనందు , విజయ్ దళిత జర్నలిస్టుల ఫారం తదితరులు పాల్గొన్నారు



గుడ్డి తిమ్మన్న ఘన నివాళులు

నవతెలంగాణ- ధరూర్



మండలపరిధిలోని హవానపల్లె గ్రామానికి చెందిన గుడ్డి తిమ్మన్న (44) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. వెంటనే విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి,నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.వీరి వెంట,డి.శేఖర్ నాయుడు,వెంకటేష్ నాయుడు,శ్రీ రాములు, గంజిపేట రాజు,తిమ్మప్ప గౌడ్,ముని మౌర్య,బోరు రాములు,ధరూర్ రవీందర్, ఆంజనేయులు,రంగా స్వామి,కామేష్ మరియు తదితరులు ఉన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలన



నవతెలంగాణ ధరూర్

మండల పరిధిలోని గుడ్డం దొడ్డిలో గ్రామంలో ఉన్న తెలంగాణ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల, అలంపూర్ ను ఎంఈఓ రవీం ద్రబాబు సందర్శించారు. పాఠశాలలో ఉన్న కిచెన్ రూమ్ పరిశీలించి మధ్యాహ్నం చేసే వంటలను పరిశీలించారు.విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది. స్టోర్ రూమ్ లో ఉన్న సరుకులను కూడా పరిశీలించడం జరిగింది. పదో తరగతి విద్యార్థుల ప్రీ ఫైనల్ పరీక్షలు కూడా పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఝాన్సీరాణి పాల్గొన్నారు.

ఏఎక్స్ఎల్ఏఐ కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ గట్టు

మండల పరిధిలోని తప్పెట్లమొర్సు గ్రామంలోని ఉన్న ఎంపీపీ ఎస్ పాఠశాల ప్రాథమిక పాఠశాల లోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఏ ఎక్స్ ఎల్ ఏ ఐ గట్టు ఎంఈఓ నల్లారెడ్డి ఆధ్వర్యంలో హాండ్స్-ఆన్ ఆక్టివిటీ ప్రారంభించారు.అదేవిధంగా మండలంలోని ఎంపీపీ ఎస్ చాగదోణ ఎంపీపీ ఎస్ ఇందువాసి పాఠశాలలో కూడా ఈ కార్యక్రమం ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యా యుల సహకారంతో, ప్రాథ మిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రారంభించారు. కార్యక్రమంలోని పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఆగస్టు రఘు ,లక్ష్మన్న, వివిధ పాఠశాల హెడ్మాస్టర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

5
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
ఆదివారం | మార్చి 16, 2025 | www.navatelangana.com

వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి.

నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ ముందర శనివారం పోలీసులు వాన దారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలని చాలా వరకు నివారించవచ్చని సూచించారు. వాహనదారులు తప్పకుండా వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. వాహనదారులు రాష్ డ్రైవింగ్ చేయరాదని మద్యం సేవించి వాహనాలు నడపరాదని, హెల్మెట్, సీట్ బెల్ట్ ఉపయోగించాలని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడింగ్ చేయరాదని అన్నారు. వాహనాలు నడిపే సమయంలో కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని వాహనాలు నడిపితే చాలావరకు రోడ్డు ప్రమాదాలను నివారించే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సీ నారాయణ, పీసీలు హన్మంతు, సంతోష్, శ్రీనివాసులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి కి సన్మానం

నవతెలంగాణ - ఊట్కూర్



మండల పరిధిలోని ఓబ్లాపూర్ గ్రామానికి నూతన గ్రామ పంచాయతీ కార్యదర్శిగా అశోక్ గౌడ్ విధులు నిర్వహించడంపట్ల గ్రామస్తులు ఆయనకు శనివారం శాలువాలతో ఘనంగా సన్మానం చేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేష్ గౌడ్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

మార్చి 17, 18 తేదీలలో అంగన్వాడీల ధర్నా, వంటా వార్పు



నవతెలంగాణ- నారాయణపేట

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని మార్చి 17,18 తేదీలలో 48 గంటల ధర్నా, వంటావార్పు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి బలరాం శనివారం పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ఐసీడీఎస్, సీడీపీఓ కార్యాలయంలో ఈ విషయమై అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐసీడీయస్‌ను నిర్వీర్యం చేసే పీఎం శ్రీని మొబైల్ సెంటర్స్‌ను ,ఎన్ఇపీని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేని ఫెస్టోలో పేర్కొన్న విధంగా అంగన్వాడీలకు కనీస వేతనం రు.18 వేలు అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ననుసరించి, అంగన్వాడీలకు గ్రాటివిటీని గుజరాత్ హైకోర్టు తీర్పు మేరకు పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కోసం నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు దగ్గర రెండు రోజుల పాటు జరిగే వంటా వార్పు ధర్నా కార్యక్రమంలో నారాయణపేట ప్రాజెక్టులోని అంగన్వాడీ టీచర్లు మినీ టీచర్లు హెల్పార్లు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుజాత, అనిత, సుమిత్ర, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం

- తహసీల్దార్ చింత రవి

నవతెలంగాణ -ఊట్కూర్



పాఠశాల విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని తహసిల్దార్ చింత రవి అన్నారు. శనివారం మండల పరిది. లోని పెద్దపొర్ల గ్రామంలోని ఎంపీపీ ఎస్ ఉర్దూ తెలుగు మీడియం పాఠ శాలలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులు ఎలా చదువుతున్నారు. విద్యార్థులకు ప్రశ్నలు వేసి సమాధానం తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో చదివి ఉపాధ్యాయులు చెప్పిన విద్యా బోధనలు విని చదువులో ఉన్నత స్థానాలకు ఎదగాలని, వీటి కోసం ప్రతి ఒక విద్యార్థి కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యత గల భోజనాన్ని వడించాలని వంట నిర్వాహకులకు సూచించారు. వంటగదిలోకి వెళ్లి బియ్యం పరిశీలించారు. పాఠశాలకు నాణ్యత గల బియ్యం అందుతు న్నాయా లేవా అని ఆరా తీశారు. పాఠశాలల్లోని రిజిస్టర్ పరిశీలించారు. విద్యార్థులు ఎంత మంది ఉన్నారు, ఎంత మంది విద్యార్థులు హాజరవుతున్నారని ఉపాధ్యాయులతో అడిగి తెలుసుకున్నారు.

సత్య సాయి వాటర్ సప్లైకార్మికులకు తక్షణమే గ్రావిటీ చెల్లించాలి

- కే.సూర్యం టీయుసీఐ రాష్ట్ర కార్యదర్శి



నవతెలంగాణ-మక్తల్

మక్తల్ ప్రాంతంలో సత్యసాయి వాటర్ సప్లై బోర్డులో 2001 నుంచి 2019 వరకు గ్రామాలకు తాగునీరు అందించే కార్మికులు ఎల్అండ్‌టి సంస్థ కింద గత 19 సంవత్సరాలుగా పని చేశారు. 1972 గ్రాటివిటీ చట్టం ప్రకారం ప్రతి సంవత్సరానికి 15 రోజుల వేతనము చెల్లించాలన్నారు. 100 మంది కార్మికులు పనిచేస్తారు. 2022లో గ్రాటిటీ చెల్లించాలని అడిగేతే 81 మంది కార్మికుల కేసులు వేశారన్నారు. ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ఆనాటి నుంచి ఈనాటి వరకు వడ్డీతో సహా చెల్లించాలన్నారు. ఎల్ అండ్ టి సంస్థ చాలా సంవత్సరాలుగా హాజరు కాకుండా తప్పించుకోవడానికి ప్రయత్నం చేసిందన్నారు. హాజరయ్యి డిపార్ట్మెంట్ వాళ్లు రియంబర్స్మెంట్ చేస్తే చెల్లిస్తామని అడ్డగోలుగా వాదిస్తున్నారు. ఇది పూర్తిగా అన్యాయమైన చర్య. చట్టం ప్రకారము ప్రధాన యజమాని ఎల్ అండ్ టీ సంస్థ కానీ మేము సబ్ కాంట్రాక్టర్ ఇచ్చామన్నారు. మాకు కార్మికులకు సంబంధం లేదని అడ్డగోలు వాదనకు దిగారు. ఒకనాడు ఆర్‌డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ నేడు మిషన్ భగీరద గా మారింది. మిషన్ భగీరథ అధికారులు కూడా ఈ కేసులో రెండవ ప్రతి కక్షి యజమాని, కనుక ప్రభుత్వం అధికారులు చట్టపరంగా చర్యలు తీసుకొని కార్మికులందరికీ తక్షణమే గ్రాటిటి చెల్లించేటట్లు చర్యలకు దిగాలన్నారు. సమావేశంలో టీయుసీఐ ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా ఉపాధ్యక్షులు ఏజీ భుట్టో, కార్మిక సంఘం నాయకులు మహేష్, శ్రీనివాసులు శెట్టి, శ్రీనివాసులు, లక్ష్మణరావు, లక్ష్మయ్య, మునీర్ చెన్నాకృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

పాలకులు మారిన అభివృద్ధికి నోచుకోని వివర్స్ కాలనీ

నవతెలంగాణ వనపర్తి

కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలోని వీవర్స్ కాలనీలో సంవత్సరాలు గడిచిన పాలకులు మారిన అభివృద్ధికి నోచుకోవడం లేదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ ఆరోపించారు. శనివారం వీవర్స్ కాలనీలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. గత 35 సంవత్సరాల నుండి కాలనీలో నివాసం ఉంటున్న చేనేత కార్మికులకు పెన్షన్ సౌకర్యం పక్క గృహాల నిర్మాణం బీటీ రోడ్డు డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టకపోవడంతో కాలనీ వాసులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆరోపించారు. 30 సంవత్సరాలు పైబడిన డ్రైనేజీ నిర్మాణం కూలిపోవడంతో మురుగునీరు చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ పడడంతో దుర్వాసన దోమలు బెడద అధికమవుతుందని చెప్పారు. తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ పథకం ద్వారా పక్క గృహాలను నిర్మించాలని, బీటీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలని చేనేత రుణాలను మాఫీ చేస్తామని నేటికి నెరవేర్చకపోవడం జరిగిందని చెప్పారు. జీపీ ద్వారా నల్ల కలెక్షన్లు పాతవి తొలగించడం జరిగిందన్నారు. మున్సిపాలిటీ అధికారులు 2016 నుండి నల్ల బిల్లులు చెల్లించాలని ఇబ్బందుల గురి చేస్తున్నారని నల్ల కలక్షనే లేవు బిల్లు ఎలా చెల్లించాలని పలువురు కాలనీ వాసులుపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి రాములు డి సత్యనారాయణ వై రాజు, డి శేఖర్ ,జే నరసింహులు, కే శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మన్యశ్రీ కాన్షీరాం జయంతి

- రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం
- ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్
- బహుజన్ సమాజ్ పార్టీనారాయణపేట జిల్లా ఇంచార్జీ





నవతెలంగాణ-ఊట్కూర్

బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మన్యశ్రీ కాన్సిరాం 91వ జయంతిని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రమైన ఉట్కూర్ లో అంబేద్కర్ విగ్రహం దగ్గర కన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్‌పీ మండల ఇంచార్జీ కొక్కు గౌతం మాట్లాడుతూ... 2 వేల సంవత్సరాల మనువాద సిద్ధాంతాన్ని కూకటి వేళ్లతో మట్టి కల్పించి భారతదేశానికే రాజకీయాలు నేర్పినటువంటి రాజకీయ శాస్త్రవేత్త మహనీయుల ఆశయాలను వెలికి తీసి నూటికి 95శాతం ఉన్నటువంటి ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలను రాజ్యాధికారమే అంతిమ దిశగా ఇంటిని కుటుంబాన్ని పెళ్లిని కూడా వద్దనుకుని " ఓట్ హమరా రాజ్ తుమరా నై చలేగా నై చలేగా" అన్న నినాదంతో పనిచేశారన్నారు. కులవృత్తులలో నీచమైన వాళ్లను కూడా అసెంబ్లీకి, పార్లమెంటుకు పంపించిన ఘనత ఒక్క కాన్సిరాంకు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో జోగిని వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర నాయకురాలు హజమ్మ, నర్సిములు, శ్రీనివాస్ బీఎస్పీ నాయకులు గుండం వెంకటేష్, యూత్ ప్రెసిడెంట్ శంకర్, వెంకటేష్, తరుణ్, రాజు, భాస్కర్, నరేష్, బాలరాజ్, రాకేష్ పాల్గొన్నారు.

- వల్లంపల్లిలో పరమ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో...

మండల పరిధిలోని వల్లంపల్లి గ్రామంలో శనివారం మన్య శ్రీ కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి 91వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ ఇన్చార్జి నరసింహ మహారాజ్, హరీష్ మహారాజ్, కిష్టన్న మహారాజ్, రమేష్ మహారాజ్, ఆనంద్ మహారాజ్, గోవిందు, నరేష్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడలో : మండల కేంద్రంలో బీఎస్పీ ధన్వాడ మండల అధ్యక్షుడు కావలి రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కాన్షిరాం 91వ జయంతిని నిర్వహించారు. కార్యక్రమానికి బహుజన్ సమాజ్ పార్టీ నారాయణపేట జిల్లా ఇంచార్జీ ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడుతూ రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని, బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు దివంగత కాన్షిరాం 91వ జయంతి వేడుకలో భాగముగా కాన్షిరాం చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. మహనీయులైన చత్రపతి శివాజీ మహారాజ్, సావిత్రి బాయి పూలే, మహాత్మ జ్యోతిబాపూలే, నారాయణ గురు, పెరియార్ రామస్వామి నాయక్‌ల ఆశయాలను నెరవేర్చిన యోధుడు మాన్యశ్రీ కాన్సీరాం అని అన్నారు. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం అని నిరూపించిన రాజనీతిజ్ఞుడు మాన్యవర్ కాన్షిరాం అని ఆయన సేవలను కొనియాడారు. ఒక మహిళను దేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి నాలుగు సార్లు ముఖ్యమంత్రి పీఠమెక్కించిన యోధుడు కాన్సీరామ్. మండల కమిషన్ కొరకు నాటి ప్రధానిపై అల్టిమేట్ జారీ చేసి.. బీసీలకు రిజర్వేషన్ సాధించిన ఘనత కేవలం కాన్సీరామ్ గారికే దక్కుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. దేశంలో ఎక్కువ జనాభా ఉన్న బీసీలకు ఒక రాజకీయ పార్టీ ఉండాలని అందుకే బహుజన్ సమాజ్ పార్టీ పెట్టారానీ అన్నారు. ఆయన ఆశాయాలను ఓటు హక్కుతో సాధించాలన్నారు. కార్యక్రమంలో ధన్వాడ మండల అధ్యక్షులు రవి, బీఎస్పీ నాయకులు భాష పాల్గొన్నారు.

మహిళల రక్షణే ‘షీ టీమ్స్’ ప్రధాన లక్ష్యం

- ఎస్పీ యోగేష్ గౌతమ్

నవతెలంగాణ- నారాయణపేట



మహిళలు, యువతులు, బాలికలు ఆకతాయిల వలన గానీ, మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొం టున్నట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లాలో మహిళల రక్షణ కోసం షీ టీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీం లు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, గృహ హింసకు గురైనా ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు బస్టాండ్ల దగ్గర, గ్రామాలలో, కాలనీలలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌లకు గురైన, ఉద్యోగ మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైన, బాలికలపై ఎవరైన లైంగిక వేధింపులకు పాల్పడిన వెంటనే నిర్భయంగా షీటీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఎస్పీ తెలిపారు. షీటీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ ద్వారా మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, వాటిలో ఫొటోలు, వీడి యోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేరుగా సంప్రదిం చలేని వారు 8712670398 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

ముడుమల్ నిలువురాళ్లను సందర్శించిన ఆర్డీవో



నవతెలంగాణ-క్రిష్ణా

రామచందర్ ప్రపంచ వారసత్వ హెూదా యునెస్కో తాత్కాలిక గుర్తింపు. నేడు ముడుమల్ నిలువురాళ్లను సందర్శించనున్న పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నారాయణపేట జిల్లా కృష్ణా మండల పరిధిలోని ముడుమల్ గ్రామ శివారులో ఉన్న నిలువురాళ్లకు యునెస్కో ప్రపంచ వారసత్వ హెూదా తాత్కాలిక జాబితాలో చోటు లభించిండతో శనివారం నారాయణపేట జిల్లా ఆర్డీఓ రామచందర్ సందర్శించి నిలువురాల ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నిలువురాళ్ల ఉన్న స్థలాన్ని ఎవ్వరూ కబ్జా చేయకుండా భద్రత ఏర్పాటు చేయాలని ఇక్కడ ఉన్న అధునాత శిలాలని కాపాడుకోవాలని మండల తహసీల్దార్ బి వెంకటేష్ కు సూచించారు. ప్రపంచ వారసత్వ యునెస్కో తాత్కాలిక హోదా మన ప్రాంతంలో ఉన్న మూడుమల్లులువురాళ్లకు దక్కడం చాలా గర్వంగా ఉందని అన్నారు. ఆదివారం రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నిలువురాళ్లను సందర్శించనున్నారని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మదన్ హన్ రెడ్డి, సర్వేర్ కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల బిక్షాటన

నవతెలంగాణ- నారాయణపేట



నారాయణపేట జిల్లా కేంద్రంలో శనివారం గ్రామపంచాయతీ కార్మికులు భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి బి.నర్సిములు జిల్లా మరియు ఉపాధ్యక్షులు ఏ.నరసింహ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల నాలుగు నెలల పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించిన ఫలితంగా డిసెంబర్‌లో 139 కోట్లు విడుదల చేయగా కొన్ని నెలలకే సరిపోగా మళ్లీ యధావిధిగా రెండు మూడు నెలలుగా పెంటింగ్‌లో మిగిలిపోయని గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లకు ఇచ్చేది రూ.9,500 అది కూడా నెలనెల ఇవ్వకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులపాలు అవుతున్నారు. కాయ కష్టం చేసే కష్ట జీవులైన గ్రామపంచాయతీ వర్కర్లకు పూట గడవని పరిస్థితిలో ఉన్నారు. ప్రభుత్వం డిసెంబర్ నుంచి నేరుగా వర్కర్స్ అకౌంట్లో డబ్బులు జమ చేస్తామని చెప్పినా, మూడు నెలలు గడచిన రాష్ట్రవ్యాప్తంగా ఏ ఒక్కరికీ అకౌంట్లో నెల జీతాలు పడలేదు. రోజు పనిచేసే శ్రమ జీవులకు కడుపునిండా తిండి ఉండాలి. కనీస అవసరాలు తీరాలంటే పైసలు అవసరం. పని చేస్తూ చేయించు కున్న ప్రభుత్వాలు జీతాలు ఇవ్వకపోతే శ్రామిక వర్గం కష్టాలను తీర్చే వారే లేరని అర్థమ వుతుంది. ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొర పెట్టుకున్న చెవిటి వాని ముందు శంఖం ఊదిన చందంగా ఉందన్నారు. కొన్ని గ్రామాలలో పంచాయతీ కార్యద ర్శులు చెక్కులు రాసిచ్చిన నెలల తరబడి ఎస్‌టిఓ ఆఫీసులో రాకపోవడం, ఈ కుబేర్ అకౌంట్లో వేసిన అది ఇప్పటికి ఓపెన్ కాదు. ఈ కుబేరుడు అకౌంట్లో ఉన్న చెక్కుల్ని వెంటనే ఓకే చేసి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఒక పక్క కోట్లాది రూపాయలు అభివృద్ధి పనుల కోసం, పెట్టుబడిదారుల కోసం ఖర్చు చేస్తున్న ప్రభుత్వం కాయకష్టం చేసే చిన్న ఉద్యోగులపై కనికరం లేకపోవడం ఉండటం సిగ్గుచేటన్నారు. జీతాలు ఇవ్వకపోతే జిల్లా వ్యాప్తంగా కార్మికులను కూడగట్టుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు, వెంకటయ్య, కృష్ణయ్య, రామ్ చందర్, కోడెప్ప, రాజు, భీశప్ప ఆశప్ప సాయిబాబా, వెంకటప్ప, మొన్నే నాయక్, మనమ్మ లక్ష్మీ, సిద్దిరాం, హనుమంతు, పాల్గొన్నారు.

తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం

నవతెలంగాణ- నారాయణపేట

ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం ఈ శనివారం ప్రత్యేక ఎజెండా తో నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల పరిధిలోని క్యాతన్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జీహెచ్ఎం సత్యనారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ ఆదేశానుసారం ఈవారం వివిధ వృత్తుల్లో స్థిరపడిన వారిచే విద్యార్థులకు ప్రేరణ సందేశాలు ఇప్పించి విద్యార్థుల కలలు సాకర మవ్వడానికి తల్లిదండ్రులు అందించాల్సిన తోడ్పాటు సహకారాలను సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షత వహించగా అడ్వకేట్ కాలేశ్వర్, డాక్టర్ విజయలక్ష్మి, హెడ్ కానిస్టేబుల్ తిమ్మా రెడ్డి, వెంకట్రాములు గౌడ్, విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు జాతి సంపద అని చిన్నచిన్న కారణాల తోటి జీవితాలను నాశనం చేసుకోకుండా క్రమ శిక్షణతో పట్టుదలతో కృషి చేస్తూ కలలను సాకారం చేసుకొని ఉన్నతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు. వివిధ వృత్తుల పట్ల గౌరవాన్ని రాజ్యాంగం పట్ల చట్టం పట్ల విధేయతను నిబద్ధతను పెంపొందించుకొని బాధ్యతాయుతమైన ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు వెంకటప్ప కనకప్ప, దత్త్రాత్రి, కృష్ణ రవికుమార్, సునీత, రెడ్డప్పా, నరసప్ప, కవిత, కే.బాలరాజు, ఈ.బాలరాజు మరియు 9వ తరగతి పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ వినియోగదారుల హక్కుల చట్టంపై అవగాహన కలిగి ఉండాలి



- జెడ్పీ సీఈవో భాగ్యలక్ష్మి

నవతెలంగాణ- నారాయణపేట

వినియోగదారుల హక్కుల చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని నారాయణపేట జిల్లా పరిషత్ సీఈఓ భాగ్యలక్ష్మి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా పౌర సరఫ రాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో భాగ్యలక్ష్మి హాజరై మాట్లాడుతూ మానవ జీవితంలో వస్తు వినియోగం తప్పనిసరి అని, ఏదైన ఒక వస్తువు కొని, ఆ వస్తువు నకిలీ లేదా నాసిరకం అయితే ఆ వస్తువుని అమ్మిన వ్యాపారి పై లేదా ఉత్పత్తి దారుల పై వినియోగదారుల ఫోరంలో కేసు వేసి నష్ట పరిహారం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్, సుధాకర్ మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల చట్టాన్ని క్షేత్ర స్థాయిలో అమలు జరిగేలా చూడాలని చెప్పారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేసి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఈ చట్టం పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. వినియోగదారుల హక్కులపై ఫోరం సభ్యుడు లడ్డి అశోక్, హజమ్మ మాట్లాడుతూ పుట్టిన పిల్లాడి నుంచి చనిపోయే వరకు అందరూ వినియోగ దారులే అవుతారని తెలిపారు. కల్తీ రహిత సమాజాన్ని నిర్మించాలంటే ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు. బంగారం నుంచి మొదలుకొని పాలిథిన్ కవర్ వరకు ప్రతీ వస్తువుకు అది మంచిదా ? లేక నకిలీదా అని తెలిపేందుకు హాల్ మార్క్, ఐఎస్ఐ లాంటి గుర్తులు ఉంటాయని, వాటిని చూసిన తర్వాతే మనం కొనుగోలు చేయాలని సూచించారు. సమావేశంలో పలువురు ఫోరం సభ్యులు, రేషన్ డీలర్లు వినియోగదారుల హక్కుల చట్టం గురించి తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సమావేశంలో చర్చించిన అంశాలన్నిటిని కలెక్టర్ కు నివేదించడం జరుగుతుందని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బాల్‌రాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఎం మాసన్న, డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, వినియోగదారుల ఫోరం సభ్యులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

చెప్పులు కుట్టి జీవించే వారిపై మున్సిపల్ అధికారుల ప్రతాపం ఆపాలి: సిపిఐ

నవ తెలంగాణ- వనపర్తి

వనపర్తి పట్టణం షాపింగ్ కాంప్లెక్స్ ఎదుట షెడ్లు నిర్మించుకొని చెప్పులు కుట్టి జీవించే చర్మకారులపై మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సిబ్బంది ప్రతాపం చూపించడం ఆపాలని సిపిఐ పట్టణ కార్యదర్శి జే రమేష్, జిల్లా నేత గోపాలకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద, మున్సిపల్ సిబ్బంది కూల్చివేసిన చర్మకారుల షెడ్డును, తొలగించిన బండలను పరిశీలించారు. అనంతరం అంబేద్కర్ చౌక్ లో డ్రైనేజీలను ఆక్రమించి కొందరు నిర్మించిన మెట్లను, బ్లాక్ అయిన డ్రైనేజీ ని పరిశీలించి మాట్లాడారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద భారీ డ్రైనేజీ పై చెప్పులు కుట్టే దళితులు 20 ఏళ్ల క్రితం నుండి తడికల షెడ్డు వేసుకొని చెప్పులు కుట్టి బతుకుతున్నారన్నారు. డ్రైనేజీ మురుగు తీసేందుకు షెడ్లు అడ్డంగా ఉన్నాయనే నెపంతో సానిటరీ ఇన్స్పెక్టర్ వాటిని తీయించాలని సిబ్బంది పురమయిస్తున్నారన్నారు. శనివారం మున్సిపల్ సిబ్బంది ఒక షెడ్డును బండలను ధ్వంసం చేశారన్నారు. షెడ్లను తొలగించకుండానే డ్రైనేజీని శుభ్రం చేసే అవకాశం ఉన్నప్పటికీ, ఉద్దేశపూర్వకంగా చెప్పులు కుట్టే దళితులను అక్కడి నుంచిపంపేయాలన్న దురుద్దేశమే అధికారులలో కనిపిస్తోందన్నారు. షెడ్లను తొలగిస్తే చెప్పులు కుట్టే దళితుల బతుకులు రోడ్డున పడతాయన్నారు. అంబేద్కర్ చౌక్ రోడ్డు, రాజు చౌక్, కొత్త బస్టాండ్, జూనియర్ కాలేజ్ రోడ్డు, వివేకానంద చౌరస్తాతదితర ప్రాంతాల్లో రోడ్డు పక్కన పెద్ద పెద్ద ఇల్లు షాపులు నిర్మించుకున్న వారు డ్రైనేజీలను ఆక్రమించి మెట్లు నిర్మించారన్నారు. డ్రైనేజీలపై నిర్మించిన మెట్లను తొలగించమని మున్సిపల్ అధికారులు ఎందుకు అడగడం లేదన్నారు. డ్రైనేజీలపై మెట్లు నిర్మించడంతో చెత్త చెదారం డ్రైనేజీల్లో పేరుకుపోయి రోడ్లపై వెళ్లే వారికి కంపు కొడుతోందన్నారు. డ్రైనేజీలు ఆక్రమించి మెట్లు నిర్మించిన వారు సంపన్నులు కావడంతో మెట్లు తీయమని అడిగే ధైర్యం మున్సిపల్ అధికారులు శానిటరీ ఇన్స్పెక్టర్లకు లేదన్నారు. చెప్పులు కుట్టేవారు పేదవారి కావడంతో డ్రైనేజీ పై షెడ్డు తీయమని వేధిస్తున్నారని విమర్శించారు. సిపిఐ నేత చిన్న కురుమన్న చెప్పులు కుట్టే కార్మికులు శాంతయ్య, వెంకటేశ్వర్లు, నజీర్, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-2లో సత్తా చారిన రామ్ రెడ్డి పల్లి అశ్విని..

నవతెలంగాణ - ఊరుకొండ

నిరుపేద వ్యవసాయ కుటుంబంలో పుట్టి పెరిగి.. విద్యాభ్యాసంలో చక్కటి ప్రతిభ కనబరిచిన నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం రామ్ రెడ్డి పల్లి గ్రామానికి చెందిన గోవిందు పద్మ యాదయ్య దంపతుల కూతురు అశ్విని గ్రూప్-2 ఫలితాల్లో విజయం సాధించింది. శుక్రవారం రాంరెడ్డిపల్లి గ్రామంలోని గ్రూప్-2 లో విజయం సాధించిన అశ్విని ఇంటికి గ్రామ మాజీ ఎంపీటీసీ కల్మిచర్ల గోపాల గుప్తా, పలువురు గ్రామ పెద్దలు వెళ్లి.. ముందుగాఅభినందనలు తెలిపి.. అశ్విని తల్లిదండ్రులకు, అశ్వినికి పూలమాలలు వేసి శాలు వాలతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబం నుంచి కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి గ్రూప్-2 ఫలితాల్లో అర్హత సాధించిన అశ్విని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు. ఈ సందర్భంగా అశ్విని మాట్లాడుతూ.. తమ తల్లిదండ్రులు కష్టపడి తనను చదివించారని.. తన తల్లిదండ్రుల కృషి తోనే తాను కష్టపడి చదివి గ్రూపు-2 లో అర్హత సాధించానని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీకార్యదర్శి కిరణ్, గ్రామ పెద్దలు సుజ్జీవన్ రెడ్డి, ఆంజనేయులు, వెంకటేష్, తిరుపతి రెడ్డి, వెంకటస్వామి, అనంతరాములు, తదితరులు పాల్గొన్నారు.